# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






కార్తీక పున్నమి వేళ.. దీప కాంతులతో ప్రకాశించిన శైవక్షేత్రాలు


సంపుటి:02 సంచిక:86 శనివారం నవంబర్ 16, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# గత ప్రభుత్వ అప్పులు, తప్పులే రాష్ట్రానికి శాపం

ఇప్పటికి తేలింది రూ.9,74,556 కోట్ల అప్పులు...తవ్వితే ఇంకెంత ఉంటాయో?

1995 నాటి ప్రభుత్వంలో కూడా ఇంతటి దారుణ పరిస్థితులు లేవు

సమస్యలు అధిగమించి ఒక్కో ఇటుకా పేర్చుతూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని చెప్పడం లేదు

రాష్ట్ర ఆదాయం పెంచేందుకు గత ఐదేళ్లలో ఒక్క కార్యక్రమం కూడా చేయలేదు

అసమర్థపాలనలో ప్రజల తలసరి ఆదాయం తగ్గింది...తలసరి ఖర్చు పెరిగింది

2018-19 నాటికి 13.5 శాతం ఉన్న గ్రోత్ రేట్ 2023-24 నాటికి 10.6 శాతానికి తగ్గింది

వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం సహకారంతో వెలికితీశాం

సూపర్-6 హామీలతో పాటు అదనంగా మరిన్ని పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తాం

కన్నతల్లిపై అసభ్యకర పోస్టింగులు పెట్టించే వాళ్లు మనుషులా... పశువులా..?

తల్లి వ్యక్తిత్వాన్నే హననం చేయించినవారు నాయకులా?

సోషల్ మీడియా సైకోల కట్టడికి ప్రత్యేక చట్టం

-శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

గత ప్రభుత్వ అప్పులు, విధ్వంసంపై అసెంబ్లీలో సీఎం సుధీర్ఘ ప్రసంగం

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

'గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, పాపాలు, నేరాలే రాష్ట్రానికి శాపంగా మారాయి. అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజా సపంద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాముల కోసమే స్కీములు పెట్టి చరిత్రలో లేని విధంగా రాష్ట్రాన్ని దోచేశారు. ప్రజల ఆశలు నెరవేర్చాలంటే మరింత శ్రద్ధ పెట్టాల్సి ఉంది. రాత్రికి రాత్రే అద్భుతాలు జరుగుతాయని అనుకోవడం లేదు. ఒక్కో ఇటుకా పేర్చుతూ ముందుకెళ్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్ర సహకారంతో వెలికితీశాం.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర అప్పులు, గత ప్రభుత్వ తప్పులు, నేరాలు, విధ్వంసంపై సభలో సీఎం వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...

ప్రజల నమ్మకాన్ని నూటికి నూరు శాతం నిలబెడదాం

'ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే..వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది...ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్ తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. 1995లో సీఎం అవ్వకముందు యేడాది పాటు ఆర్థిక శాఖా మంత్రిగా చేశాను.

మిగతా 2లో




వైభవంగా ఒంటిమిట్ట కోదండ రాముడి కార్తిక పౌర్ణమి కళ్యాణం

## అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్ తో 8 విభాగాల్లో ప్రభుత్వం కీలక ఒప్పందాలు



2

## కడప ఎస్పీ విద్యాసాగర్ ను కలిసిన వివేకా కుమార్తె డాక్టర్ సునీత



ప్రజాభూమిప్రతినిధి, కడప

తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సుదీర్ఘ కాలంగా న్యాయం కోసం పోరాడుతున్న డాక్టర్ సునీతారెడ్డి కడప ఎస్పీ విద్యాసాగర్ ను కలిశారు. వివేకా హత్య కేసు గురించి ఎస్పీకి వివరించారు. వివేకా హంతకు లకు శిక్ష పడేలా పోలీసులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డి అభ్యంతరకర పోస్టులపైనా సునీత ఎస్పీతో చర్చించారు. అనంతరం, కడప నుంచి హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు. విద్యాసాగర్ కు ముందు కడప ఎస్పీగా వ్యవహరించిన హర్షవర్ధన్ రాజును కూడా సునీత గత ఆగస్టులో కలిశారు. మొదట హోంమంత్రి అనితను కలిసిన అనంతరం, సునీత అప్పటి ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసి తండ్రి హత్య అంశంపై మాట్లాడారు. కాగా, హోంమంత్రి అనితను కలిసిన సమయంలో... వివేకా హంతకులకు స్థానిక పోలీసుల అండ లభిస్తోందని సునీత ఆవేదన వెలిబుచ్చారు. సీబీఐ విచారణకు పోలీసుల సహకరించేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# టీచర్లపై అక్రమ కేసులు ఎత్తివేస్తాం

త్వరలోనే మెగా డీఎస్సీని ప్రకటిస్తాం

అభ్యర్థుల వయోపరిమితి పెంచేందుకు చర్యలు

9వ తరగతి నుంచే ఇంటర్ ఓరియెంటేషన్

అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ ప్రకటన



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వచ్చే విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభలో ఆయన టీచర్ల నియామకాలపై సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, గత అయిదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండిపడ్డారు. టీడీపీ హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని లోకేశ్ తెలిపారు.

మిగతా 2లో

# బడ్జెట్ పెట్టడానికి వీలు లేని రీతిలో ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు

## అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

''బడ్జెట్ పెట్టలేదు అని పదేపదే వైసీపీ నేతలు అన్నారు. అసలు బడ్జెట్ పెట్టడానికి వీలు లేని రీతిలో ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు'' అని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యాల కేశవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్‌పై ఆయన సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వ హయాంలో పాలసీలు రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూలంగా పనిచేశాయని అన్నారు. అభివృద్ధి కోసం అప్పులు చేయాలి తప్ప సంక్షేమం కోసం అప్పులు చేయడం సరికాదన్నారు. ''చంద్రబాబు నాయుడు అధికారంలో దిగిపోయిన రోజు అప్పులు రూ. 3 లక్షల 75 వేల కోట్లు. జగన్ ప్రభుత్వం దిగిపోయినప్పుడు ఉన్న అప్పులు రూ. 9 లక్షల 70 వేల కోట్లు అంటే దాదాపు రూ.10 లక్షల కోట్లు. అప్పులు వివిధ పద్దుల కింద ఉంటాయి. ఒకే చోట ఉండవు. తెచ్చిన ప్రతి రూపాయిలో 60 శాతం మూలధన వ్యయంగా టీడీపీ హయాంలో పెట్టాం. జగన్ తెచ్చిన అప్పుల్లో 22 శాతం మూలధన వ్యయానికి ఖర్చు చేశారు. లెక్కల్లోకి వెళ్తే అది 15 శాతమే ఉంది. రూ. 1600 కోట్లతో పట్టిసీమ కడితే అయిదేళ్లలో రూ. 44 వేల కోట్లు అది రైతాంగానికి తెచ్చిపెట్టింది. వైసీపీ ప్రభుత్వానికి వ్యక్తిగత సంపదను పెంచడం మాత్రమే తెలుసు. ప్రజల సంపదను పెంచడం వారి ఉద్దేశం కాదు'' అని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.''కేంద్రం ఇచ్చిన 93 పథకాలను ఆపేశారు. 100 శాతం గ్రాంట్ ఇచ్చే పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం ఆపేసింది. ఇప్పుడు ఒక్కో పథకం రివైవ్ చేయాలంటే గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 60 పైసలు రాష్ట్రం ఇవ్వాల్సిన 40 పైసలు కట్టాల్సి వచ్చింది. అప్పులు, అప్పులకు వడ్డీలు ఆ వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది.


మిగతా 2లో

# బ్యూటీషియన్ల కోసం కేంద్రం కొత్త పథకం

నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో డబ్ల్యూఈపీ వేదిక

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో వేదిక

అర్బన్ కంపెనీతో కలిసి పైలెట్ ప్రాజెక్టు ప్రకటించిన కేంద్రం



న్యూఢిల్లీ:సౌందర్యాలంకరణ రంగంలో ఉన్న వారి కోసం కేంద్రం కొత్త పథకం ప్రకటించింది. దీనిపేరు ది ఉమెన్ ఆంట్రప్రెన్యూర్ షిప్ ప్లాట్ ఫాం (డబ్ల్యూఈపీ). ఇది నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో నడిచే ఒక వేదిక. అర్బన్ కంపెనీ భాగస్వామ్యంతో నేడు పైలెట్ ప్రాజెక్టును ప్రకటించారు. బ్యూటీషియన్లు, ఆరోగ్య పరిరక్షణ రంగంలో పనిచేస్తున్న వారికి ఈ పథకం ద్వారా చేయూతనివ్వనున్నారు. ఈ పథకం ద్వారా బ్యూటీషియన్లు, తదితరులు తమ వ్యాపారాలను మెరుగుపర్చుకునేందుకు తోడ్పాటు అందించనున్నారు. ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతంలో ఈ పథకం పైలెట్ ప్రాజెక్టు కోసం 25 మందిని ఎంపిక చేయనున్నారు. స్కిల్లింగ్, లీగల్, కాంప్లయన్స్, ఫైనాన్షియల్ యాక్సెస్, మార్కెట్, బిజినెస్ డెవలప్ మెంట్ సర్వీసుల్లో ఆ మహిళలకు శిక్షణ ఇవ్వనున్నారు.

## అమిత్ షా హెలికాప్టర్ లో తనిఖీలు నిర్వహించిన ఎన్నికల అధికారులు

న్యూఢిల్లీ:మహారాష్ట్రలో నవంబరు 20న ఎన్నికలు జరగనుండగా, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెలికాప్టర్ ను ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేశారు. అమిత్ షా హింగోలీ నియోజక వర్గంలో ప్రచారానికి వెళ్లారు. అయితే, హెలీప్యాడ్ వద్దకు వెళ్లిన ఎన్నికల అధికారులు అమిత్ షా ఉపయోగిస్తున్న హెలికాప్టర్ లో నిశితంగా సోదాలు చేశారు. హెలికాప్టర్ లో ఉన్న బ్యాగులను, సూట్ కేసులను, ఇతర సరంజామాను సోదా చేశారు. ఈసీ నియమావళిని అనుసరించి ఈ తనిఖీ కార్యక్రమం మొత్తాన్ని వీడియో తీశారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని అమిత్ షా స్వయంగా వెల్లడించారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగాలని బీజేపీ కోరుకుంటుందని, ఎన్నికల సంఘం నియమావళి పట్ల తమకు గౌరవం ఉందని అమిత్ షా తెలిపారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిపేందుకు ఎన్నికల వ్యవస్థకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# గత ప్రభుత్వ అప్పులు, తప్పులే రాష్ట్రానికి శాపం

మొదటిపేజీ తరువాయి

ఆనాడు కూడా ఇప్పుడున్న పరిస్థితులు లేవు. నాడు కూడా ఆర్థిక ఇబ్బందులు వచ్చా యి. సవాల్ గా తీసుకుని పాలన కొత్తపుంతలు తొక్కించాం. 1995 నాటి పాలన ఒక మోడల్. కష్టాల నుండి బయటకు తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి గట్టి పునాది వేసి ముందుకెళ్లాం. 2014లో విభజన జరిగిన తీరు మనమంతా చూశాం. రాష్ట్రానికి ఆదా యం లేదు, కనీసం పెన్షన్లు...జీతాలు వస్తాయా అని భయపడిన రోజులు ఉన్నా యి. 2014లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ప్రజల సహకారంతో, అనుభవంతో సమర్థవంతంగా పని చేశాం. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. విభజనతో రాజధాని లేని పరిస్థితి ఏర్పడింది. 33 వేల ఎకరాలను 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 72 శాతం మేర పోలవరాన్ని పూర్తి చేశాం... టీడీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చి ఉంటే 2021 నాటికే పూర్తయ్యేది. 13.5 శాతం గ్రోత్ రేట్ సాధించాం. పెట్టుబడులు, పథకాలు, పాలసీలతో దేశ దృష్టిని ఆకర్షించాం. కానీ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విధ్వంసం చేశారు.

ఆ విధ్వంస పరిస్థితులు అర్థం చేసుకోవడానికే నాలుగైదు నెలల సమయం పట్టింది. కనీసం ఒక్క శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేయకపోవడమే కాకుండా కాగ్ కు కూడా లెక్కలు ఇవ్వలేదు. ఆడిటింగ్ చేయించకుండా ఇష్టానుసారంగా చేశారు. రాష్ట్రంలో విభజన వల్ల జరిగిన నష్టం కంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ జరిగింది. విధ్వంసం, అరాచకాలు, అసమర్థ, చీకటి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కివెళ్లేలా చేశారు. రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బతీశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసి ప్రజల పక్షాన నిలబడ్డాం.

### దొరికిన కాడికి దోచేశారు

గత ప్రభుత్వం చేసిన విధ్వంసం, దోపిడీని వినూత్నంగా చేసింది. రాజకీయ నాయకుడు ఇలా కూడా దోపిడీ చేసి తప్పించుకుంటారని కలలో కూడా అనుకోలేదు. దొరికినకాడికి దోచేశారు. తప్పుడు పనులకు వ్యవస్థలను వాడుకుని నాశనం చేశారు. ప్రజాధనాన్ని దుబారా చేశారు. రాజధాని నిర్మాణం ఆపే శారు. మేటీ నగరంగా అమరావతి రూపు దిద్దురకుంటుదని అందరూ అనుకు న్నారు. లక్ష కోట్లు ఖర్చు అవుతందుని తప్పుడు ప్రచా రం చేశారు. ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు.. ..రైతులు ఇచ్చిన భూముల్లో 10 వేల ఎక రాలు మిగులుతుంది. దాన్ని విక్రయిస్తే రాజ ధాని నిర్మాణం జరిగిపోతుందని చెప్తే వినిపించుకోలేదు. జీవనాడి పోలవ రంను పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రా నికి కరవు రాదని పని చేశాం. కానీ దయా ఫ్రం వాల్ ను దెబ్బతీశారు. ఏజన్సీ, అధికారులను మార్చి ప్రాజెక్టును గాలికొదిలేశారు. రెం డే ళ్ల పాటు ప్రాజెక్టును అసలు పట్టించుకోలేదు.

### విద్యుత్ రంగంలో రూ.1.29 లక్షల కోట్ల నష్టం

ప్రభుత్వ టెర్రరిజంతో ఉద్యోగ, ఉపాధి అవకావాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని పరిశ్రమలు తరలిపోయాయి. రూ.1.29 వేల కోట్లు విద్యుత్ రంగంలో నష్టం వచ్చింది. సోలార్, విండ్ తో చేసుకున్న ఒప్పందాల ప్రకారం విద్యుత్ తీసుకోలేదు...కోర్టు తీర్పుతో రూ.9 వేల కోట్లు అప్పనంగా ఇవ్వాల్సి వచ్చింది. రూ.7.91 పైసలు పెట్టి బయట మార్కెట్ లో విద్యుత్ కొన్నారు. తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారు. 40 లక్షల మంది భవన నిర్మాన కార్మికులు ఆధారపడిన ఇసుకను దోచుకు న్నారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోచుకున్నారు. ఇక మద్యం పాలసీ అయితే ఇప్పటికీ అర్థం కావడం లేదు.

మద్యం తయారు చేసే కంపెనీలను బెదిరించి బలవంతంగా లాక్కుని సొంత బ్రాండ్లు తయారు చేశారు. వాళ్లే తయారు చేయడం, షాపులకు పంపిణీ చేయడం, అమ్మకం కూడా వాళ్లే చేశారు. ఆన్ లైన్ నగదు విధానం లేకుండా చేశారు. తాడేపల్లి ప్యాలెస్ కు కలెక్షన్ సొమ్ము వచ్చేది. మొన్నటిదకా రాష్ట్రంలో సైకో బ్రాండ్స్ దొరికేవి...కానీ ఇప్పుడు ప్రపంచంలోని అన్ని బ్రాండ్లు లభిస్తున్నాయి. పన్నులు లెఫ్ట్ అండ్ రైట్ వాయించారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీశారు. శాంతి భద్రతలు ఇలా కూడా చేశారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా పోలీస్ వ్యవస్థను ఉపయోగించారు. ఆస్తులను ధ్వంసం చేశారు...తోటలు నరికేశారు.. భూములు కబ్జా చేశారు. భూములను 22ఏ కింద మార్చి...వారి పేరుపై మార్చుకోగానే తొలగిస్తారు. కరోనా రాకుండా ఉండేందుకు డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే...వేధించి పిచ్చివాన్ని చేసి నడిరోడ్డుపై పడేసి చనిపోయేలా చేశారు. కాపాడాలని ఎంత ప్రయత్నించినా కాపాడలేకపోయాం.

### ఐదేళ్లలో మూలధన వ్యయం సున్నా

ఐదేళ్లలో మూలధన వ్యయం తగ్గించారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతలు పడిపోయాయి. ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా గుంతల పూడ్చివేతకు ఖర్చు చేయలేదు. వ్యక్తి ఐపీ పెడితే అప్పులోళ్లు వచ్చినట్లు ఏపీ పరిస్థితి తయారైంది. ఆర్థిక ఉగ్రవాదం సృష్టించారు. పొలానికి అడవి నుండి పందులు వస్తాయి...తిన్నంత తిని పోతూ పోతూ నాశనం చేసి వెళ్తాయి. అదే విధంగా రాష్ట్ర పరిస్థితిని కూడా గత పాలకులు మార్చారు. అడవి పందులు విధ్వంసం చేస్తే మళ్లీ పంట వేసుకునే అవకాశం ఉంటుంది..కానీ వాళ్లు చేసిన విధ్వంసంతో ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. ప్రజలు నమ్మి ఓట్లేసినందుకు దుర్మార్గంగా వ్యవహరించారు. ఆదాయం సృష్టించడానికి ఒక్క పని కూడా చేపట్టలేదు. పెట్టబడులు పెట్టేవారిని తరిమే శారు...నమ్మకం కోల్పోయేలా చేశారు. ఎన్డీయే గెలవకపోతే ఉన్న రెండుమూడు ఎకరాల భూమి అమ్మకుని వెళ్లిపోయే పరిస్థితి ఉండేదని ప్రజలు భావించారు. ప్రపంచంలోని తెలుగువారంతా ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు వేశారు.

### సొంత పత్రికకు ప్రజాధనం తగలేశారు

రూ.430 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ నిర్మించుకున్నారు.

ఆ బిల్డింగులు చూసి నాకే కళ్లు తిరిగాయి. ప్రభుత్వ ధనంతో ప్యాలెస్ లు కడతారా.? సిగ్గూఎగ్గూ లేకుండా కుటుంబ సభ్యులకు కూడా ప్యాలెస్ లు కట్టుకున్నారు. రుషికొండపై 7 బ్లాకులు కట్టారు. పర్యావరణాన్ని విధ్వంసం చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, సుప్రీం కోర్టు మొట్టికాయలు చేసినా తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టులను మభ్యపెట్టారు. కోట్లు కుమ్మరించి ప్యాలెస్ కట్టుకున్నారు కానీ దానిలోకి వెళ్లలేకపోయారు. రూ.750 కోట్లతో సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకున్నారు. వాటిని తొలగించడానికి రూ.30 కోట్ల దాకా ఖర్చు అయింది. ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేశారు...కోర్టు ఆదేశాలతో వాటిని తొలగించడానికి వేల కోట్లు తగలేశారు. రూ.400 కోట్లు సొంత పత్రిక సాక్షికి ప్రకటనల రూపంలో ఇచ్చుకున్నారు. ప్రజాధనంతో వాలంటీర్ల ద్వారా సాక్షి పత్రికను కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చుకున్నారు.

### కన్నతల్లిపై అసభ్యకర పోస్టింగులు పెట్టించే వాళ్లు మనుషులా...పశువులా..?

ఇక సోషల్ మీడియా సైకోలను తయారు చేశారు. కన్నతల్లిపైనా అసభ్యకర పోస్టింగులు పెట్టించే పరిస్థితికి వచ్చారంటే ఏమనుకోవాలి.? కన్నతల్లి శీలాన్ని శంకించే పరిస్థితి ఉందంటే వాళ్లు మనుషులా...పశువులా..? తల్లి వ్యక్తిత్వాన్నే హననం చేసేవారికి మనం ఒక లెక్కా.? ఎన్డీయే కూటమిలోని నేతలు, కార్యకర్తలు ఎవరూ అసభ్య పోస్టులు పెట్టరు...ఒకవేళ పెడితే కఠినంగా శిక్షిస్తాం. ఆడబిడ్డలు గౌరవంగా బతికేలా చేస్తాం. రాబోయే రోజుల్లో ఏ ఆడబిడ్డా అవమాన పడటానికి వీల్లేదు.

చట్టానికి పదును పెట్టి కఠినంగా వ్యవహ రిస్తాం. ఆర్గనైజ్డ్ క్రైమ్ చేశారు. రాజకీయంలో అవినీతి చూసి ఉంటాం...కానీ అవినీతి, అక్రమాలకే రాజకీయాల్లోకి వచ్చిన వారిని చూస్తున్నాం. టీడీపీ స్థాపించి 45 ఏళ్లు అయింది...ఇప్పటికీ మాకు టీవీ, పేపరు లేవు. కానీ అధికారంతో అవన్నీ ఏర్పాటు చేసుకున్నారు. రైతు బజార్లు, ఎమ్మార్వో కార్యాలయానికి తాకట్టు పెట్టారు. మద్య నిషేధం అని చెప్పి ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు 25 వేల కోట్లు. కేంద్ర నిధులు దారి మళ్లించారు. పేదల పథకాలకు గండికొట్టారు. 2019కి ముందు లోకేష్ 24 వేల కి.మీ సిమెంట్లు రోడ్లు వేయించారు... కానీ గత అయిదేళ్లు ఏం చేశారో తెలీదు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టారు. జల్ జీవన్ మిషన్ గొప్ప కార్యక్రమం. ప్రతి ఇంటికి నీరివ్వడం ఈ పథకం లక్ష్యం. 45 శాతం మేర కేంద్రం నిధులు ఇస్తుంది. దాన్ని కూడా అస్తవ్యస్థం చేశారు. ప్రయోగాలతో విద్యా వ్యవస్థను నాశనం చేశారు. స్కూళ్లు విలీనం చేయడం వల్ల డ్రాప్ అవుట్ రేట్ పెరిగింది. ఇంగ్లీష్ మీడియం వాళ్లే ప్రవేశపెట్టినట్లు... అంతక ముందు లేనట్లు ప్రవర్తిం చా రు. ఎవరైనా మాట్లాడితే పేదలకు లుగా చిత్రీ క రించారు. వైద్య, వ్యవసాయ, అన్ని రం గాలను చిన్నచూపు చూసి నాశనం చేశారు.

### తేలింది రూ.9,74,556 కోట్ల అప్పులు...తవ్వితే ఇంకెంత ఉంటాయో

అప్పులు ఎక్కడున్నాయని మాట్లాడుతున్నారు. ప్రభుత్వ అప్పులు రూ.4.35 లక్షల కోట్లు ఉన్నాయి. పబ్లిక్ అకౌంట్స్ లయబిలిటీస్ రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ అప్పులు రూ.2,48,670 కోట్లు, సివిల్ సప్లై శాఖలో రూ.36 వేల కోట్లు, విద్యుత్ రంగంలో రూ.34,267 కోట్లు, అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ రూ.1,13, 244 కోట్లు, ఉద్యోగులకు రూ.21,980 కోట్లు, నాన్ కాంట్రిబ్యూషన్ సింకింగ్ ఫండ్ కింద రూ.1,191కోట్లు...ఇవన్నీ కలుపుకుం టే రూ.9,74,556 కోట్లు అప్పులు ఉన్నాయి. ఇది అబద్ధం అని ఎవరు వచ్చినా లెక్కలు చూపించి గుంజిళ్లు తీయిస్తా. జీవోలు ఆన్ లైన్ లో లేకుండా చేస్తే తిరిగి ఆన్ లైన్ విధానం ప్రవేశపెట్టాం. గడిచిన ప్రభుత్వం దాచి పెట్టిన చీకటి జీవోలను కూడా ఆన్ లైనో లో పెట్టాం. 2014-19 మధ్య 6 పైసలు ఎలక్ట్రిసిటీ డ్యూటీ వేశాం...అది కూడా బోర్డుకే వెళ్లేవి. కానీ గత ప్రభుత్వం రూపాయికి పెంచి ప్రభుత్వమే తీసుకుంది. వాటర్ టారిఫ్ కిలో లీటర్ కు రూ.40ల నుండి రూ.120 పెంచారు. ఇసుక మేము ఉచితంగా ఇస్తే టన్ను రూ.470లకు అమ్ముకున్నారు. ఆర్థిక లోటు రూ.35,440 కోట్ల నుండి రూ.59,995 కోట్లకు పెంచారు. జీఎస్డీపీ రేషియో 44 నుండి 55కు పెంచారు. తలసరి ఖర్చు 2019కి ముందు రూ.74,790 ఉంటే 2023-24 నాటికి రూ.1,44,336కు పెరిగింది. అప్పులు, ఖర్చులు పెరిగి ప్రజల ఆదాయం తగ్గింది. తలసరి ఆదాయం గ్రోత్ రేట్ 13.2 శాతం నుండి 9.5 శాతాకి తగ్గింది. ఇండస్ట్రియల్ క్రెడిట్ గ్రోత్ రేట్ 15.3 శాతం నుండి 6.8 శాతానికి తగ్గింది. తలసరి వినియోగం 9 శాతం నుండి 2 శాతానికి తగ్గింది. యూనిట్ స్టార్టెడ్ ప్రొడక్షన్ 288 యూనిట్ల నుండి 80 కి తగ్గిపోయింది. దేశంలోనే వ్యవసాయంలో 16.6 శాతం గ్రోత్ రేట్ ను మేము సాధిస్తే వారొచ్చాక 10.5 శాతానికి తగ్గిపోయింది. మొత్తంగా 13.5 గ్రోత్ రేట్ ఉంటే దాన్ని 10.6 శాతానికి దిగజార్చారు. 3 శాతం గ్రోత్ రేట్ తగ్గితే రూ.6.94 లక్షల కోట్ల కోట్ల ఆదాయం తగ్గిపోతుంది. ఇప్పటికి 13.5 శాతం గ్రోత్ రేట్ ఉంటే రూ.76,195 కోట్ల అదనపు ఆదాయం వచ్చేది.

రూ.76 వేల కోట్లతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. జీఎస్డీపీ 2018-19 నాటికి తెలంగాణ కంటే మన రాష్ట్రానికి రూ.17 వేల కోట్లు అదనంగా ఏపీకి తెచ్చాం. 2023-24 నాటికి ఏపీ తెలంగాణ మధ్య రూ.62 వేల కోట్లు అధికంగా తెలంగాణ సాధించింది. అంటే ఏపీ ఆదాయం కంటే తెలంగాణ ఎక్కువ సాధించింది. అంటే ఇది గత పాలకులు అవినీతి, అసమర్థత కాక మరేమిటి.? తలసరి ఆదాయంలో ఏపీ, తెలంగాణ మధ్య 2018-19 నాటికి రూ.55 వేలు ఉంటే 2023-24 నాటికి రూ.1.14 లక్షల ఉంది. తలసరి ఆదాయం పెరగలేదు, వృద్ధి రేటు లేదు. బటన్ నొక్కితే ప్రజలకు ఏమైనా వచ్చిందా...అప్పులు పెరిగాయి.

### ఆస్తుల సృష్టి జరగలేదు...బటన్లు నొక్కేందుకు అప్పులు తెచ్చారు

అమరావతి, పోలవరం, విద్యుత్ రంగం విధ్వంసం చేశారు. ఐదేళ్ల పెట్టుబడి దారుల్లో నమ్మకం పోయింది. ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ఏమీ కల్పించలేదు. ఐదేళ్ల పాటు రాష్ట్రం విష వలయంలో చిక్కింది. ఆస్తుల సృష్టి లేదు...ఆదాయం పెరగలేదు. ఆదాయం తగ్గింపుతో పాటు పన్నులు పెంచారు. బటన్లు నొక్కేందుకు అప్పులు తెచ్చారు...ఆస్తులు తాకట్టు పెట్టారు. మేము అధికారంలోకి రాగానే 7 శ్వేత పత్రాలు విడుదల చేశాం. స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపకల్పన చేశాం. ప్రజలు 21 మంది ఎంపీలను గెలిపించడంతో ఢిల్లీలో పలుకుబడి పెరిగింది. కేంద్ర సహకారం లేకుంటే రాష్ట్రం ఏమయ్యేదో తెలిసేది కాదు. రాష్ట్రాన్ని వెంటిలేటర్ నుండి ఇప్పుడే వెలికి తీశాం. 150 రోజుల్లో ఎన్నో పథకాలు, నిర్ణయాలు, పాలసీలు తెచ్చాం. సంపద సృష్టించి, ఉపాధి మార్గాలు పెంచాలని ముందుకెళ్తున్నాం.

ఏ రాష్ట్రంలో లేని విధంగా 6 పాలసీలు తెచ్చాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకె ళ్తున్నాం. సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే 5 హామీల అమలపై సంతకం చేశాం. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. రూ.4 వేలు సామాజిక పెన్షన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఏపీ. ధనిక రాష్ట్రాలు కూడా ఇవ్వడం లేదు. అన్నా క్యాంటీన్లు కూడా నాశనం చేశారు. పేద వాడికి భోజనం పెట్టడాన్ని కూడా ఓర్చుకోలేకపోయారు. నూతన మద్యం పాలసీ, ఇసుక పాలసీ తెచ్చాం. నియోజకవర్గాల్లో ఎమ్మె ల్యేలు ఈ పాలసీలను సమర్థవంతంగా అమ ల య్యేలా బాధ్యత తీసుకోవాలి. అంద రం ప్రజల మనోభావాల ప్రకారం పని చేయాలి.

### నేరస్తుల రాజకీయ ముసుగు తొలగిస్తాం

జీరో టాలరెన్స్ విదానంతో వెళ్తాం. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలనుకునే వారికి ముసుగు తొలగిస్తాం. సభకు వైసీపీ ఎమ్మెల్యేలు రాకపోవచ్చు...కానీ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. త్వరలో టూరిజం పాలసీ కూడా తీసుకొస్తాం. అమరావతి, పోలవరాన్ని పట్టాలెక్కించాం. గోదావరి-కృష్ణా-పెన్నా నదులు అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవు ఉండదు. సూపర్-6 లో ఇచ్చిన దీపం-2 పథకం అమలు చేశాం. 48 గంటల్లోనే సిలిండర్ కు డబ్బులు అందిస్తున్నాం.

లబ్ధిదారులకు నేరుగా అందించే విధానాన్ని త్వరలో తీసుకొస్తాం.. 150 రోజుల్లో లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం. రూ.860 కోట్లతో రోడ్లపై గుంతలు పూడ్చుతున్నాం. గౌడలకు 10 శాతం మద్య షాపులు కేటాయించాం. దూపదీపనైవేద్యాలకు రూ.10 వేలకు పెంచాం. వేద విద్య అభ్యసించిన వారికి రూ.3 వేలు భృతి అందిస్తున్నాం. రైతులకు పెట్టిన 1670 కోట్ల బకాయిలు చెల్లించాం. పాడి రైతులకు 90 శాతం రాయితీతో షెడ్లు నిర్మిస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లు, నక్కపల్లి, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నాం.

ఓర్వకల్లులో 300 ఎకరాలు డ్రోన్ హబ్ కు కేటాయించాం. రైల్వే జోన్ కు భూమి కేటాయించాం..త్వరలో ప్రధాని మోదీ భూమి పూజ చేస్తాం. డిసెంబరులో లక్ష ఇళ్లు గృహ ప్రవేశాలు నిర్వహిస్తాం. గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల ఇంటి జాగా ఇస్తాం. సంసద సృష్టించి ఆదాయంపెంచి, మళ్లీ పేదల సాధికారతకు ఖర్చు చేస్తాం. సూపర్ 6 హామీలను పూర్తిగా నెరవేర్చడమే కాదు..అదనంగా మరిన్ని పథకాలు అమలు చేస్తాం.' అని స్పష్టం చేశారు.

## టీచర్లపై అక్రమ కేసులు ఎత్తివేస్తాం

మొదటిపేజీ తరువాయి..ఇదే సమయంలో ఉపాధ్యాయులపై వైసీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు.

### నారాయణ కాలేజీలకు పోటీగా...

ఏపీలో కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను నడుపుతామని మంత్రి లోకేష్ అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, 20 నుంచి 30 కిలోమీటర్ల మధ్య డిగ్రీ కళాశాల ఉండాలనేది నిబంధన అని అన్నారు. ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్, స్కూల్ ఎడ్యుకేషన్‌కు చాలా తేడా ఉంటుందని, గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. టీచింగ్‌ను బలోపేతం చేసి విద్యార్థులను ఎస్సెస్ చేసి కొందరికి ఫోకస్‌గా చదువు చెబుతున్నామన్నారు. ఈ ఏడాది10 శాతం అడ్మిషన్లు పెరిగాయన్నారు. నారాయణ కాలేజీలతో పోటీ పడేలా ఇంటర్ కాలేజీలు నడుపుతామని చెప్పారు. 9 వ తరగతి నుంచి ఇంటర్ కోసం ఓరియంటేషన్ ట్రైనింగ్ చేయాలని చెప్పారు. స్కూల్‌లకు ర్యాంకింగ్ మెకానిజం పెడదామని భావిస్తున్నామని, డిసెంబర్ మొదటి వారంలో పీటీఎం నిర్వహిస్తున్నామని.. సభ్యులు కూడా పాల్గొనాలని మంత్రి లోకేష్ అన్నారు.

## బడ్జెట్ పెట్టడానికి వీలు లేని రీతిలో ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు

మొదటిపేజీ తరువాయి

గతంలో అప్పుల కోసం తప్పులు చేశారు. పొరుగు రాష్ట్రాలు 8 శాతం వడ్డీకి తెస్తే వీరు 10.50 శాతానికి చేశారు. ఉద్యోగులు రూ.80 వేల కోట్లు సీపీస్, స్మాల్ డిపాజిట్లు వంటివి ఉంటాయి వాటికి ప్రభుత్వం ధర్మకర్త. ఆ అకౌంట్లలో రూ.80వేల కోట్లు కనపడటం లేదు. ఇందులో రూ.21 వేల కోట్లు రాజ్యాంగ బద్ధంగా విధిగా ఇవ్వాల్సినవి కూడా దారి మళ్లించారు. ఇది ఆర్థిక అరాచకం అని కూడా అనలేం, అంతకు మించి చేశారు'' అని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు.వైసీపీ సర్పంచులు ఉన్న చోట నిధులు ఇవ్వకపోవడంతో రూ. 1450 కోట్లు గ్రామాలకు అందించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

జగన్ ప్రభుత్వం చివరకు చిన్న పిల్లల చిక్కీల్లోనూ రూ.175 కోట్లు బకాయిలు పెట్టిందని అన్నారు. రహదారులకు రూ.810 కోట్లు కూటమి ప్రభుత్వంలో కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒకటో తేదీన ఉద్యోగులకు జీతం ఇవ్వడం మర్చిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు మేలు చేశామని ఉద్ఘాటించారు. అమరావతికి ఇచ్చిన రూ. 15వేల కోట్లు అప్పుగా తెచ్చామో, గ్రాంటా అనేది కేంద్ర ప్రభుత్వం చెబుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఢిల్లీకి వెళ్లారంటే వారి వ్యక్తిగత కేసుల కోసమేనని ఆరోపించారు. రైల్వేజోన్‌కు త్వరలోనే భూమి పూజ చేయిస్తామని తెలిపారు. రూ. 55 వేల కోట్ల జాతీయ రహదారిని రెండున్నరేళ్లలో పూర్తిచేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం డివెల్యూషన్‌లో రూ. 5700 కోట్లు అధనంగా ఈసారి వచ్చిందని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రతి ఢిల్లీ పర్యటన ఏదో ఒక లబ్ధిని రాష్ట్రానికి కలుగ జేస్తోందని తెలిపారు. దళిత విద్యార్థులకు నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు.

## అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్ తో 8 విభాగాల్లో ప్రభుత్వం కీలక ఒప్పందాలు

అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరం తీర్చిదిద్దడంతో పాటు వివిధ రంగాల్లో అధునాతన సాంకేతికత, పరిశోధనల ఫలాలను ఏపీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు దేశంలోనే పేరెన్నిగన్న రీసెర్చి ఇనిస్టిట్యూట్ అయిన ఐఐటీ మద్రాస్ తో కూటమి ప్రభుత్వం పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, అత్యాధునిక పరిశోధనలు నిర్వహించడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే సామాజిక సంబంధిత కార్యకలాపాల్లో ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఐఐటీ మద్రాస్ నిర్ణయించింది. ఐఐటీ-ఎం ప్రతినిధులతో ఈరోజు ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. సాయంత్రం ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్, ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల నడుమ కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాదర్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కృతికా శుక్లా, విజయరామరాజు, యువరాజ్, కన్నబాబు, ఐఐటీ మద్రాస్ డైరక్టర్ ప్రొఫెసర్ విజినాథన్ కామకోటి, డీన్ ఆఫ్ ప్లానింగ్ రామానుజం సారథి, ఎంజే శంకర్ రామన్ (సీఈవో, ఐఐటీ-ఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్), ప్రొఫెసర్ మహేష్ పంచాగ్నుల (మాజీ డీన్, ఐఐటీ-ఎం కార్పొరేట్ రిలేషన్స్), ప్రొఫెసర్ రవీంద్రన్ (హెడ్, సెంటర్ ఫర్ రెస్పాన్సిబిల్ ఎఐ), రాజేష్ (ఐఐటీ-ఎం అల్యూమినస్), చెన్నై సీఎంవో అధికారి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

1. ఐఐటీఎం–ఏపీ సీఆర్డీయే ఒప్పందం

అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహాల కోసం ఈ ఒప్పందం కుదిరింది. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఫిజికల్, వర్చువల్ పద్ధతుల్లో ఐఐటీఎం సంస్థ ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేస్తుంది.

2. ఐఐటీఎం – ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం

సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటీఎం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఒప్పందం కుదిరింది. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పరిశోధనతో పాటు కన్సల్టెన్సీ, విద్య, శిక్షణ ప్రయోజనాలను సాధించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

3. ఐఐటీఎం – ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ఒప్పందం

స్వయం ప్లస్, ఐఐటీఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫాంల ద్వారా స్కేల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

4). ఐఐటీఎం – ఏపీ విద్యాశాఖ ఒప్పందం

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరుపార్టీల నడుమ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఐఐటీఎం ప్రవర్తక్ విద్యాశక్తి ద్వారా ఏపీలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐఐటీఎం సాంకేతిక శిక్షణ ఇస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శక కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.

5). ఐఐటీఎం – ఇన్వెస్టిమెంట్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ శాఖ ఒప్పందం

విమానాశ్రయాలను లాజిస్టిక్స్ / మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ముఖ్యంగా కుప్పం, పుట్టపర్తి విమానాశ్రయాలపై దృష్టిసారించడం, ఆయా ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలను గుర్తించి అభివృద్ధి చేయడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

6. ఐఐటీఎం – ఐటీ శాఖ ఒప్పందం

అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేయడం... తద్వారా రాష్ట్రంలో అంతర్జాతీయ డేటా కనెక్టివిటీని మెరుగుపరచడం ఈ ఒప్పందం ఉద్దేశం.

7. ఐఐటీఎం – ఆర్టీజీఎస్ శాఖ ఒప్పందం

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్ వేర్ మౌలిక సదుపాయాలను మెరుగు పర్చడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం ఐఐటీఎం ప్రవర్తక్ తో ఏపీ ఆర్టీజీఎస్ కలసి పనిచేస్తుంది.

8. ఐఐటీఎం – క్రీడల శాఖ ఒప్పందం..అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐఐటీఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ఈ ఒప్పందం ఉపకరిస్తుంది.

ప్రజాభూమి



# శివాభిషేకం దీపారాధన పుణ్యప్రదం

ప్రజాభూమి బ్రహ్మంగారి మఠం:




కార్తీక పౌర్ణమి నాడు శివాభిషేకం దీపారాధన పుణ్యప్రదమని ఈ మాసమంతా దీపారాధన చేస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారు తెలిపారు తితిదే మన గుడి కార్తీక మాస మహోత్సవంలో భాగంగా ఈశ్వరి దేవి మఠం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటుచేసిన పారాయణ కార్యక్రమంలో కార్తీక పౌర్ణమి విశిష్టత,కార్తీక దీపోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ బిల్వార్చన,దీపారాధనలతో స్వామిని ఆరాధిస్తే ఆ పరమశివుని అనుగ్రహంతో తరించవచ్చునని కృతిక నక్షత్రం పేరున కార్తీకమాసం అని పేరు వచ్చిందని కృతినకు అధిపతి రవి అని అగ్నిస్వరూపమని ప్రకృతి సమత్యుత్తకు మేడిమి అని వెలుగు రూపంలో చేకూర్చేదే దీపారాధన అని వారు వివరించారు.తితిదే ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో ఐదు రోజులపాటు కార్తీక మాస మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో చాపాడు వెంకటసుబ్బారెడ్డి,సంపత్ కుమార్ ఉమాపతి,భాస్కర్ రెడ్డి చెన్నారెడ్డి నాగిరెడ్డి సిద్ధమ్మ శేషయ్య నారాయణస్వామి అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబును ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన టిటిడి బోర్డు మెంబర్

ప్రజా భూమి జగ్గంపేట



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాష్ట్ర సచివాలయంలో టీటీడీ బోర్డు మెంబర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. చంద్రబాబు నాయుడుతో తనకు ఉన్న అనుబంధాన్ని చిత్ర రూపంలో మేమంటూ గా అందించి శ్రీవారి లడ్డు ప్రసాదం చంద్రబాబుకు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా చంద్రబాబు జ్ఞాపికలో ఉన్న ఫోటోలు ఒక్కొక్కటిగా తిలకించి ఎప్పుడు ఎక్కడ తీయించుకున్న విషయాలను నెహ్రూ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 74 సంవత్సరాల వయసులో నాకు ఆ భగవంతుడు కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేయాలని ఈరోజు ఆయనను కలవడం జరిగిందని ఆయనతో గత 40 సంవత్సరాలుగా నాకున్న అనుబంధాన్ని చిత్ర రూపంగా తీర్చిదిద్ది ఒక ఫోటో ఫ్రేమ్ లో నిక్షిప్తం చేసి అందించామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు మంచి రోజులు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డి జిఎం ఏఎస్ ప్రకాష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం, కాట్రావులపల్లి గ్రామం లో ఆయిల్ పామ్ రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ %ఙ + వీ% ఏ స్ ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆయిల్ పామ్ కి మంచి రోజులు వచ్చాయని ఈ పంటను రైతులు అందరు వేసుకోవడం ద్వారా అధిక లాభాలను ఆశించవచ్చని రైతులందరు విరివిరిగా మొక్కలను నాటలని కోరారు. అలాగా 24 నెలలు నిండిన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు. అలాగే కార్యక్రమంలో జగ్గంపేట హార్టికల్చర్ ఆఫీసర్ పి లావణ్య పాల్గొని మాట్లాడుతూ పామ్ఆయిల్ రైతులందరికీ విజ్ఞప్తి అని కొత్తగా పామ్ ఆయిల్ తోట వేసుకొనే రైతు లకు మొక్క ఖరీదు 193/- రూపాయలు పూర్తి సబ్సిడీ పై మొక్కలు ఇవ్వడం జరుగుతుంది. ఎవరైనా రైతులు ఉంటే వారికి ఈ విషయం తెలియజేయండి. మొక్కలు వేసినందుకు గాను 1 హెక్టర్(2.5ఎకరాలు )కు 5250/- రూపాయలు మొక్కలు పెంపకనికి, అందులో అంతర పంటలు వేసినందుకు గాను 1హెక్టర్ కు (2.5ఎకరాలు ) 5250/- రూపాయలు ఇలా నాలుగు సంవత్సరాలు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారు రైతు అకౌంట్ కి సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది మనకు 2 సంవత్సరాల వయస్సు గల మొక్కలు(విదేశీ వంగడలు ) అందుబాటులో ఉన్నాయని కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ధమ్ పేట వాసులకు ఇళ్ళ పట్టాలు మంజూరు చేసి, మౌలిక వసతులు కల్పించాలి

## ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి పెద్దాపురం ఒకటో వార్డు.

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా పెద్దాపురం నియోజకవర్గం, పెద్దాపురం ఒకటో వార్డు దమ్ పేటలో భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ సభను ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఏఐఎఫ్టీయు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. సభ అనంతరం పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ దోపిడీ రహిత సమాజం కోసం విప్లవోద్యమంలో అనేక మంది అమర వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని కొనియాడారు.సమాజం లో నిరుద్యోగం, వివక్షత, దోపిడి, లంచగొండితనం వంటి రుగ్మతలు పెరిగిపోయాయన్నారు. ఉండడానికి ఇల్లు లేక, తినడానికి తిండి లేక, రోగం వస్తే వైద్యం అందక అనేకమంది సతమతమవుతున్నారన్నారు. పెద్దాపురం ఒకటో వార్డు దమ్ పేట వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి , మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు అమరుల పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అప్పుడే మనం అమరులకు అర్పించి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, డివిజన్ నాయకులు డి. సురేష్, బీడీలు నాగేశ్వరరావు, తోట వీరబాబు, కోట అప్పల నరస, చిన్న వెంకటలక్ష్మి, పలివెల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాకు రెండు ఇసుక రీచ్ లు కేటాయింపు

## కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఇసుక అందుబాటులో లేని కాకినాడ జిల్లాకు ప్రక్క జిల్లా తూర్పుగోదావరి జిల్లాలోని వేమగిరి, తీపర్రు-3 ఇసుక రీచ్లు ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం తెలిపారు.ఇందుకు జీవో ఎంఎస్.66 ను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. సవరించిన ఉచిత ఇసుక విధానం-2024 ప్రకారం జిల్లా స్థాయిలో అన్ని ఇసుక కార్యకలాపాలు జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్వహణ, పర్యవేక్షణ చేస్తుందన్నారు.కాకినాడ జిల్లాలో కాకినాడ,పెద్దాపురం, గొల్లప్రోలు ప్రాంతాల్లో మూడు స్టాక్ యార్డులు ఏర్పాటు చేసి వినియోగదారులకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలోని ఇసుక రీచ్లు నుండి సుమారు 5 వేల టన్నుల ఇసుక సరఫరా అవుతోందన్నారు.టన్ను ఇసుక కాకినాడ స్టాక్ యార్డ్ వద్ద.600రూపాయలు ,పెద్దాపురం స్టాక్ యార్డ్ వద్ద 600 రూపాయలు ,గొల్లప్రోలు స్టాక్ యార్డ్ వద్ద 582 రూపాయలు లు లోడింగ్ ఛార్జీల రూపంలోచెల్లించాలన్నారు.లోడింగ్ చేయడానికి ఏజెన్సీలను నియమిస్తామన్నారు. కార్యక్రమంలో డిఆర్వో కె.వెంకట్రావు,జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి రోజు స్వామివారికి పట్టు వస్త్రాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో రెండో కాశీగా పిలవబడుతున్న శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి స్వామివారి ని కు కార్తీక పౌర్ణమి పుణ్యదినం పురస్కరించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి తరపున పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ శుక్రవారం ఉదయం పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి , పురుహూతికా శక్తి పీఠం ఆలయాల్లో స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడు రాబోయే రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున కుక్కుటేశ్వర స్వామి, అమ్మవార్ల దీవెనలను కోరుకున్నట్లు పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తెలిపారు. స్వామి, అమ్మవార్లను తలచుకున్నా, పూజ చేసినా విజయానికి ఢోకా ఉండదనేది భక్తుల విశ్వాసమని, ఈ ఆలయానికి భక్తిప్రపత్తులతో వచ్చే ప్రతి జీవితం సార్ధకం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురవరపు సురేష్ మారేడు రంగబాబు సుజాత శ్రీనివాస్ పద్మ శ్రీలక్ష్మి పాల్గొన్నారు

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక జగ్గంపేట, మల్లిపాక లలో రెండు జంటలకు 40,000 అందుచేత

ప్రజా భూమి జగ్గంపేట





నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు సొంత నిధులు అందజేస్తున్నారని ఎస్వీఎస్ అప్పలరాజు మారిశెట్టి భద్రం అన్నారు.పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని వారు తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్వయంగా వివాహ వేదిక వద్ద పెళ్లి అందజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని అన్నారు. జగ్గంపేట మండలం జగ్గంపేట కు చెందిన పడాల సత్య కుమార్ గారి కుమార్తె పడాల స్వాతి సందాసి రాజేష్ మల్లిపాకకు చెందిన వజ్రంగి అర్జునుడు గారి కుమార్తె నవ్యశ్రీ ,రాండి కుమార్ వివాహ వేడుకకు హాజరై జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కులు రెండు జంటలకు 40 వేల రూపాయలు అందజేశారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, దేవరపల్లి మూర్తి, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి, పడాల బాలాజీ జగ్గంపేట, మల్లిపాక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నా - డిఆర్ఓ కి వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 8 వ తేదీ నుండి నిర్వహించిన ప్రజాపోరు క్యాంపెయిన్ ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్, జిల్లా సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ, నగర కమిటీ సభ్యుడు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు వరాలు కురిపిస్తూ సామాన్యులపై భారాలు మోపుతుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హత్యాచారాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు, దేశ ప్రజల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలన్నారు. మద్యం పాలసీ దారుణంగా ఉందన్నారు. ప్రజలు అభ్యంతరం తెలిపిన చోట బ్రాందీ షాపులు తొలగించాలన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్ భారాలు రద్దు చేయాలని, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అత్యవసర మందులు, వైద్య పరికరాలపై జి.ఎస్.టి. పూర్తిగా తొలగించాలన్నారు. కాకినాడ నగర పాలక సంస్థకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని , మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు బకాయి లేకుండా ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పడకల స్థాయిని 2500 కు పెంచి వైద్య సేవలు మెరుగుపరచాలని కోరుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం నిర్వహిస్తున్న ఆందోళనలను ప్రజలు బలపరిచాలన్నారు.ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యుడు మలక వెంకట రమణ, సూరిబాబు ల తో పాటు మేడిశెట్టి వెంకటరమణ, పాలిక రాజేంద్ర ప్రసాద్, సిహెచ్. రమణి, జి. భూలక్ష్మి, గౌరి, దుర్గ, ఏసూరి శ్రీనివాస్, చిట్టిబాబు, రాంబాబు, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రావు, గంగాధర్, టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..





# ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నందువల్ల రైతులు సంతోషం పడుతున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి



ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొన సాగుతుండడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలోపే ధాన్యం సొమ్ము నిధులు రైతు బ్యాంకు ఖాతాకు జమవుతున్నాయని తెలిపారు ధాన్యం సేకరణ ప్రక్రియ లో అత్యంత ముఖ్యమైనటువంటి గోనే సంచులు, హమాలీ కార్మి కులు, ధాన్యం రవాణా విషయంలో ఆరుగాలం శ్రమించి పండించిన రైతాంగానికి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పౌర సరఫరాల శాఖ నిరంతరాయంగా రేయింబవళ్లు రైతులకు అండగా ఉంటూ సత్వర సేవలు అందించడమేకాక రైతులు తాము ఇచ్చిన ధాన్యానికి 48 గంటల్లో డబ్బులు పడతాయనే భరోసా ఇచ్చినప్పటికీ అంతకన్నా ముందే కేవలం 12 నుంచి 18 గంటల్లోనే డబ్బులు రైతులు ఖాతాలో జమ వుతున్నాయన్నారు.ఈ విషయంలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. అందు వల్ల మిగిలిన రైతులు కూడా తాము పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకుని మంచి గిట్టు బాటు ధరలు పొంది వ్యవసా యాన్ని లాభ సాటిగా మార్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బిర్సా ముండా జయంతి



ప్రజాభూమి, వి.ఆర్.పురం

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం, జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్నమాణిక్యం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో బిర్సా ముండా చిత్రపటానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదివాసి నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా వంటి జాతీయ నాయకులను మర్చిపోకూడదని, చిన్న వయస్సులో జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వ్యక్తి బీర్సా ముండా అనీ, గిరిజన ప్రజల సమస్యలు తన సమస్యలుగా పరిగణించి గిరిజనులను చైతన్యం చేసారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ మల్లిశేఖర్ మాట్లాడుతూ నాటి గిరిజన బిడ్డల హక్కుల కొరకు పోరాటం చేసిన యోధుడు బిర్సా ముండా అనీ, ఈయనతోపాటు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు గిరిజనల హక్కుల కొరకు పోరాటం చేసారన్నారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు నూనె రమేష్ మాట్లాడుతూ బిర్సముండా 25 సంవత్సరాల చిన్న వయసులోనే తన జీవితాన్ని గిరిజన ప్రజల కొరకు త్యాగం చేసిన మహనీయుడన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంట్ సెంట్రల్ హాల్ నందు బిర్సా ముండా యొక్క చిత్రపటాన్ని ఏర్పాటు చేసారంటే ఆయన ఎంతటి మహానీయుడో అర్థం చేసుకోవాలనన్నారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట్రావు, ఆర్. సిహెచ్.నాగేశ్వరరావు, జి.హారతి, ఎస్.అప్పనమ్మ, కె. శకుంతల, కె.శైలజ, కె.శ్రీలక్ష్మి, కె. శ్రీదేవి, ఆర్.మౌనిక, జి. సాయికుమార్, పి.అలివేలు, పి. సుభద్ర, బి.సంగం నాయుడు తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పి జాన్సన్ బాబు

ప్రజాభూమి, కాకినాడ

ఇవాళ భారతదేశంలో విద్యా వ్యవస్థ విచ్ఛిన్నమవుతుందని దాన్ని కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత విద్యార్థుల మీద ఉన్నదని అందులో భాగంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సెక్యులర్ స్వేచ్ఛ సమానం లాంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పి జాన్సన్ బాబు పిలుపునిచ్చారు .శుక్రవారం ఉదయం స్థానిక సూర్య కళామందిర్ లో ఏఐఎస్ఎఫ్ కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ డి శ్రీను అధ్యక్షతన జరిగింది అంతకుముందు ఏఐఎస్ఎఫ్ పతకాన్ని జాన్సన్ బాబు ఆవిష్కరించారు ఇంకా ఈ సమావేశంలో %ఖుఙఎట% మాజీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోకలప్రసాద్ ఏ ఐ ఎస్ ఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ నాయకులు నాగలక్ష్మి, ప్రసాద్ మహేష్ తదితరులు ప్రసంగించారు

**నూతన కమిటీ** ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా జి ప్రసాద్ ( పెద్దాపురం) ప్రధాన కార్యదర్శిగా డి శ్రీనివాస్ ( కాకినాడ, ఏ నాగలక్ష్మి ( తుని) రమేష్ ( ప్రత్తిపాడు,)సహాయ కార్యదర్శి లుగా తంగెళ్ల అక్షయ్ ( పిఠాపురం) దీప్తి ( సామర్లకోట,) కోశాధికారి గా శ్రీరామ్ ( అన్నవరం) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## శివనామంతో మారుమోగిన శివాలయాలు.




ప్రజాభూమి, టి.నరసాపురం.

కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాసంలోని పౌర్ణమి శుక్రవారం రావడంతో శివాలయాలు శివ భక్తులతో కిటకిట లాడాయి ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో మండలంలోని చిన్న కాశీగా పేరుగాంచిన టీ నర్సాపురం లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం మరియు మక్కినవారిగూడెం రాకపోతే పల్లి గ్రామాలలో గల శివాలయాలలో శివ భక్తులు అభిషేకాలు చేయించుకున్నారు కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం నుండి మహిళ లు పెద్ద సంఖ్యలో దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు మహిళలతో నిండిపోయాయి ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో రాత్రి జ్వాలా తోరణం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పుస్తక పఠనం ద్వారా మెరుగైన విషయ పరిజ్ఞానం ఏఎస్ఐ కంపా సోమరాజు



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

పుస్తక పఠనం ద్వారా మెరుగైన విషయపరిజ్ఞానాన్ని పొందవచ్చని అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కంపా సోమరాజు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పుస్తక ప్రదర్శనఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎఎస్ఐ సోమరాజు మాట్లాడుతూ విజ్ఞాన సమపార్జనకు పుస్తక పఠనం మేలైన మార్గమని అన్నారు. పుస్తక పఠనంతో మనోవికాసం కలుగుతుందని తెలిపారు. పఠనాసక్తి పెంపొందించుకోవడం వలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అనంతరం గ్రంథాలయాధికారిణి ఎస్.రామలక్ష్మి సీనియర్స్, జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద ప్రత్యేక పూజలు పిల్లల కోసం పానాసారాలు



ప్రజా భూమి, కామవరపుకోట

కార్తీక పౌర్ణమి సందర్భంగా గుంటుపల్లి బౌద్ధారామాల వద్ద వందలాది మంది భక్తులు కార్తీక పూజలు, పనసరాలు నిర్వహించారు. ధర్మ లింగేశ్వర ఆలయం వద్ద నూతన వధూవరులు పూజలు నిర్వహించారు. పిల్లల కోసం పలువురు ఆలయం వద్ద ప్రాణాసారం నిర్వహించారు.గుంటుపల్లి బౌద్ధాలయాల వద్ద భక్తుల సందడి చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయం ఎదురుగా 366 ఒత్తులు వెలిగిస్తారు . ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో గుంటుపల్లి బౌద్ధ ఆరామాల వద్ద భక్తుల సందడి కనివిందు చేశాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు దీంతో విద్యార్థిని విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి బౌద్ధారామాల వద్ద సందడి చేశారు.

## కె కోట డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం





ప్రజాభూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు అధ్యక్షతన ఎన్.ఎస్.ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన "కళాశాల అభివృద్ధి కమిటి" కార్యదర్శి గూడపాటి కేశవరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు తో కలిసి ఎన్ఎస్ఎస్ విభాగం నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు విద్యార్థులను ఉద్దేశించి కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ విభాగం నిర్వహించే కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని సామాజిక స్పృహ, నైతిక విలువలను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం సి.పి.డి.సి సెక్రటరీ కేశవరావు కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు, సి.పి.డి.సి సెక్రటరీ జి కేశవరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, ఉమ , ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంతర్ కళాశాల పురుషుల మహిళ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పురుషులు మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు సోమవారం రాజ మహేంద్రవరం లోని నన్నయ్య వర్సిటీ ప్రాంగణంలో జరిగాయి. ఈ పోటీలలొ పిఠాపూర్ రాజస్ గవర్నమెంట్ కాలేజీ నుంచి లిఫ్టర్లు పాల్గొని 6 గోల్డ్ మేడల్స్ 5 సిల్వర్ మేడల్స్ మరియు టీం ఛాంపియన్ షిప్ సాదించినారు ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి . తిరుపణ్యం అభినందించినారు.మరియు పీడీలు డాక్టర్ వర్మ, డాక్టర్ రమణ, దుర్గారావు,గేమ్స్ బాయ్ శ్రీను, స్టాఫ్ అభినందించినారు

## పేదల భూములకు పట్టాలు ఇవ్వాలి

**భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలి**
**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి డిమాండ్**
**సిపిఎం టీ. నర్సాపురం మండల మహాసభలో పిలుపు.**




ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలంలో అసైన్డ్, సీలింగు మరియు ఇరిగేషన్ భూములు పేదలకు పంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రవి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు టీ నర్సాపురం మండలం మహాసభ ఏ ఎస్ ఆర్ నగర్ మెట్టపై అనుమాలు మురళి, మడకం సుధారాణి, సరియం దుర్గమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైనజిల్లా కార్యదర్శి ఏ.రవి మాట్లాడుతూ మండలంలో పేదల సాగు చేసుకున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 25 ఏళ్ల పై నుండి ఈ ప్రాంతంలో గిరిజనులు, దళితులు, పేదలు, భూములు కోసం పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అయినా పేదల సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఎర్రకాలువ ఇరిగేషన్ భూముల్లో సాగు చేసుకుంటున్నా వారికి ఎక్సెల్ పట్టాలి వాళ్ళని డిమాండ్ చేశారు. ఎస్సార్ నగర్ మెట్టపై ఇల్లు నిర్మించుకొని నివాసం ఉన్న పేదలకు,ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, వారికి కనీస సౌకర్యాలైన మంచినీరు, విద్యుత్తు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రామమ్మగూడెం గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించాలని, దళితులు గిరిజన పై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు. ఈ పోరాటాల్లో ప్రజలను ఐక్యంగా సిద్ధపడాలని రావాలని కోరారు. ఈ మండలంలో దళితులు గిరిజనుల నిష్పత్తి ప్రకారం అర్హులైన పేదలందరికీ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దళితవాడలో స్మశాన భూములు సమస్యలు, కనీస సౌకర్యాల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించడంలో లోపం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు విధానాల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రానున్న కాలంలో ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీలోకి ప్రజలందరూ రావాలని ప్రజా సమస్యలపై నికరంగా పోరాడుతున్న సిపిఎం ను ఆదరించాలని కోరారు. డిసెంబర్ 13 14 15 తేదీల్లో జరుగుతున్న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని,ఆ మహాసభలకు వేలాదిగా తరలిరావాలని 13వ తేదీ జరుగుతున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కమిటీ సభ్యులు గూడెల వెంకటరావు, పి రామకృష్ణ మాట్లాడుతూ పేదల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కారం చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,మూడు గ్యాస్ సిలిండర్లు వంటి సమస్యలతో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సుమారు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సమావేశం మండల నాయకులు మడకం కుమారి, శిరీష, బుద్ధుల దుర్గమ్మ, రాజు, పూసం సూర్య రావు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీదే

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**-నిడమర్రు, గణపవరంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు తో కలిసి ప్రారంభించిన ఎంపీ మహేష్ కుమార్.**



ప్రజా భూమి ప్రతినిధి, నిడమర్రు

దేశంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టని విధంగా కార్యకర్తల సంక్షేమానికి పథకాల అమలు చేస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. నిడమర్రు, గణపవరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. గణపవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎంపీ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యకర్తలు , నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జగన్ వైఫల్యాలు కారణంగా రాష్ట్రం 30 ఏళ్లు అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఎంపీ ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారులోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచడం కోసం నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు రాబట్టారని ఎంపీ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీ పేర్కొన్నారు. తాను ఎంపీగా గెలిచిన నాటి నుంచి ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు ఎంపీ వెల్లడించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుకు అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని, త్వరలోనే ఆయనకు మంచి పదవి రాబోతుందని ఎంపీ తెలిపారు. నిడమర్రు, గణపవరం పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులు ఎంపీ మహేష్ కుమార్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సున్నంవారిగూడెంలో యూటీఎఫ్ మండల మహాసభ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల పరిధి ఏహెచ్ఎస్ సున్నంవారిగూడెం పాఠశాల యందు యుటిఎఫ్ వి ఆర్ పురం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల మహాసభను గురువారం రాత్రి నిర్వహించారు. ఈ మహాసభకు ఎన్నికల అధికారిగా విచ్చేసిన యూటీఎఫ్ ఐటీడీఏ సబ్ కమిటీ సభ్యులు యు వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు, జిల్లా ఎడిట్ కమిటీ సభ్యులు డివివి సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేశారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులు జె బాబురావు, అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు, సాహాధ్యక్షులు ఓ మంగారావు రెడ్డి, సహాధ్యక్షురాలు ఎం విజయ, కోశాధికారి ఎం బాబు, ప్రధాన కార్యదర్శి ఎన్ జగదీష్, కార్యదర్శులు ఎస్ అజయ్ కుమార్,పి రామారావు,పి రాజయ్య ఎస్ చందారావు టి అర్జున్. మండల ఆడిటర్ ఎన్ రామకృష్ణ ను ఎన్నుకున్నారు. అలాగే యూటీఎఫ్ మండల మహిళా సబ్ కమిటీ, టి విజయ్ కుమారి కన్వీనర్, కే పోచమ్మ కన్వీనర్ మెంబర్, కె శారద కన్వీనర్ మెంబర్, యస్ రమ్య కన్వీనర్ మెంబర్, సిహెచ్ శాంత కుమారి కన్వీనర్ మెంబర్ లను ఎన్నుకున్నారు. అదేవిధంగా యూటీఎఫ్ మండల సి పి ఎస్ సబ్ కమిటీ, టి రాము కన్వీనర్, కె రమేష్ బాబు, కన్వీనర్ మెంబర్, పి గురుసాయి నవీన్ కన్వీనర్ మెంబర్, యస్ రమేష్ కన్వీనర్ మెంబర్, కె రమేష్ కన్వీనర్ మెంబర్, యస్ వీర్రాజు కన్వీనర్ మెంబర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కమిటీ, పి లింగారెడ్డి కన్వీనర్, ఏ రాము కన్వీనర్ మెంబర్, ఎన్ ప్రసాద్ కన్వీనర్ మెంబర్, ఎం వీరయ్య కన్వీనర్ మెంబర్, యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ పథక కమిటీ, ఎన్ ప్రసాద్ కన్వీనర్, బి సీతా రామరాజు కన్వీనర్ మెంబర్, ఆర్ సుబ్బారావు కన్వీనర్ మెంబర్, జే సి జే వి ఎస్ నాయకులు కన్వీనర్ మెంబర్, ఈ కమిటీలన్ని ఏకగ్రీవంగా ఎన్ను కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎస్ రాజు , ఏహెచ్ఎస్ సున్నాంవారిగూడెం పీజీహెచ్ఎమ్సి యస్ అబ్బులు, ఏ హెచ్ ఎస్ రేపాక పిజిహెచ్ఎం పి రాజారావు, యూటీఎఫ్ మాజీ అధ్యక్షులు యం భీమయ్య, మండల యూటీఎఫ్ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ & సబ్ కలెక్టర్

ప్రజాభూమి, వి.ఆర్.పురం,



శుక్రవారం చింతూరు కె.జి.బి.వి పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చింతూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ &సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఉపాధ్యాయుని గా శుక్రవారం విద్యార్థులకు పాఠాలు బోధించారు. ముందుగా ఆయన ఆశ్రమ పాఠశాల ఆవరణలో విద్యార్థులచే మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. తర్వాత అదే క్యాంపస్లో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో ముచ్చటించి వారికి అందుతున్న సదుపాయాలు గురించి, స్పోర్ట్స్ మీద ఆసక్తి ఉన్నవారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్లో ఏమీ అవ్వాలి అనుకుంటున్నారో వారి యొక్కగోల్స్ గురించి అడిగి తెలుసుకూన్నారు. అనంతరం స్వయంగా విద్యార్థులకు సివిక్స్ పాఠాలు బోధించారు. విద్యార్థులు ఇంగ్లీష్ అర్థం చేసుకునే సామర్థ్యంను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సూర్య కుమారి, జి.సి.డి.వో, అల్లూరి సీతారామరాజు జిల్లా, రమదేవి ప్రిన్సిపాల్, కె.జి.బి.వి చింతూరు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే మా లక్ష్యం

**- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**



ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. తనకు చట్టసభలో అడుగుపెట్టే అవకాశం కల్పించిన పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్దే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి మండలంలో నెలకొన్న సమస్యలతో కూడిన జాబితా సిద్ధం చేశామని, ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యాదాత స్వర్గీయ శ్రీ రాఘవ రాజు సుబ్బరాజు గారి సతీమణి సత్యవతమ్మ మృతి

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మాజీ సమితి అధ్యక్షులు విద్యాదాత స్వర్గీయ శ్రీ రాజా రాఘవ రాజు సుబ్బరాజు గారి( జమిందార్ ) సతీమణి శ్రీమతి సత్యవతమ్మ గారు( 92 ) శుక్రవారం సాయంత్రం శివైక్యం చెందినారు వీరికి 9.మంది సంతానం కుమారులు 8.మంది ఒక కుమార్తె కలరు . ఇటీవల ఇటీవల అస్వస్థకు గురై చికిత్స పొందుతూ శనివారం.ఉదయం. మృతి చెందినట్లు కుమారులు చెప్పారు. అంతిమ క్రియలు శనివారం జిలకరగూడెం లోని జమీందారు వారు లో జరుగుతాయని వారు చెప్పారు.

## ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి

మండల కేంద్రంలో జీలుగుమిల్లిలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన ఇంటి వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాట్రాతికి శాలువా కప్పి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న చాట్రాతి ప్రసాద్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలకాలం కొనసాగాలని కోరారు. ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, రేపాక గోపాలం, పులగం సుబ్బారెడ్డి, గుడ్ల రాంబాబు, పొడపాటి దుర్గారావు, సాయి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ నూతన డైరెక్టర్ గా మూదీ నారాయణ స్వామి



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా ఏలేశ్వరం నగరానికి చెందిన మూది నారాయణ స్వామి కి పదవిని ఇచ్చినందుకు ప్రత్తిపాడు నియోజక వర్గంలోని రౌతులపూడి శంఖవరం ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలలో ఉన్న తూర్పుకాపు ప్రజలు ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అలమండ చలమయ్య , శిడగం మాధవ కరాటే శ్రీను పట్నాయక్ ఎండి అధికారి సాలె మల్లికార్జునరావు,సతీష్ దాసరి కృష్ణ గొల్లపల్లి శ్రీనివాసరావు దుర్గా ప్రసాద్ రావు ఆపో్క ప్రసాద్, ఊర బ్రదర్స్, జ్యోతులు నాగ వెంకట సత్య శ్రీనివాస్, డాక్టర్ సంగిరెడ్డి విజయ్ బాబు, కరో సత్యనారాయణ వేల్పుల సూరిబాబు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ దాడిశెట్టి వీరబాబు కోసిరెడ్డి గణేష్ క్రాంతి కుమార్ తదితర ప్రముఖులు ఉన్నారు.

# " గిరి ప్రదక్షిణ " భక్తులకు వెన్నా శివ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి శంఖవరం :



కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం అన్నవరంలో శ్రీ సత్యదేవునిగిరి ప్రదక్షిణకు భక్తులు పోటెత్తారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో అన్నవరం జనసంద్రమైంది. గిరి ప్రదక్షిణ లో సత్య రథంపై స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తూ ఉండగా భక్తుల జై సత్యదేవ నామస్మరణతో అన్నవరం మారు మోగింది . భక్తులకు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలతో కత్తిపూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత వెన్నా ఈశ్వరుడు(శివ ) మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. వెన్నా శివ మాట్లాడుతూ భక్తులు కార్తీక పౌర్ణమి నాడు గిరి ప్రదక్షిణ చేస్తే కోటి జన్మల పుణ్య ఫలం దక్కుతుందని, భక్తులకు మజ్జిగ, మంచినీరు అందించే భాగ్యం సత్యదేవుడు నాకు కల్పించిన వరంగా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధనాల లక్ష్మీ బాబు,కంచిబోయిన శ్రీను, పోలం చిన్న, కేలంగి జనార్ధన్, కొయ్య రమణ, గాబు కృష్ణమూర్తి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించిన ముదునూరి

ప్రజాభూమి శంఖవరం :



రాచపల్లి గ్రామానికి చెందిన బత్తిన సుబ్బారావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గం ఎట్కసిపి నేత మురళి కృష్ణంరాజు ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వ్యక్తి నుండి ప్రమాద వివరాలు తెలుసుకొని ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ప్రత్తిపాడు మండలం వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను (బంకు శ్రీను) మాట్లాడుతూ వైసీపీ నేత మురళి కృష్ణంరాజు కార్యకర్తల, పేదవారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవడంతో పాటు తన వంతు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకుంటున్నారని కొనియాడారు. రాజకీయాల్లో హుందాతనం కలిగిన వ్యక్తి ముదునూరి అనే శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి బుల్లి రామకృష్ణ, బొల్లు నాగేశ్వరరావు, మాగాపు శివ, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాభూమి,గొల్లప్రోలు



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో గొల్లపల్లి మాణిక్యాలరావు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం పర్వదినం సందర్భంగా మాణిక్యాలరావు సుమారు 100 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, బవిరిశెట్టి రాంబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు భవిరిశెట్టి గోపాల కృష్ణ, మొయిళ్ళ వీరరాఘవరావు,గొల్లపల్లి పుత్ర నాగేశ్వర రావు, దొడ్డిపట్ల మాణిక్యాలరావు, దొడ్డపట్ల కాశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తొండంగి లో కార్తీక పౌర్ణమి వేడుకలు

## అంగరంగ వైభవంగా భోగి లింగేశ్వరస్వామి తెప్పోత్సవం

ప్రజా భూమి తుని

కాకినాడజిల్లా తొండంగి శివనామస్మరణతో మార్మోగింది. పవిత్ర కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని ఇక్కడ కొలువైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత భోగి లింగేశ్వర స్వామి వారికి విశేషపూజలు పంచా మృతాభిషేకాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి.కార్తీక పౌర్ణమిసందర్భంగా తెప్పోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. సుగంధపుష్పాలంకరణ గల హంసవాహనం పై విహరించిన స్వామి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.ప్రభుత్వవిప్ యనమల దివ్య తరుపున ముఖ్యఅతిథి విచ్చేసిన యనమల రాజేష్ ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో గుద్దాల సత్యనారాయణ,మండల తెలుగు యువత అధ్యక్షుడు బంటుపల్లి అన్వేష్,జిల్లా తెలుగు యువత కార్యదర్శి దూలం మురళి,దామెర పెదబాబు,మురాలశెట్టి త్రాచు, నాగం పరమేష్, నాగం నాగబాబు, కందా మురళి, నేమాల కృష్ణ, సర్పంచ్ సోమల ప్రసాద్, మల్లి పాము సత్యనారాయణ, ప్రజల దుర్గాప్రసాద్, యనమల నాగు ,బుద్దాల రామకృష్ణ, ఖండవల్లి గణేష్, పిల్లి బాబ్జి తదితరులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

ప్రజాభూమి, గొల్లప్రోలు

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లప్రోలు పట్టణ,మండల పరిధిలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.గొల్లప్రోలులోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.రాత్రి ఆలయంలో జ్వాలా తోరణం ఏర్పాటు చేసి స్వామి,అమ్మవార్లను ఊరేగిస్తూ జ్వాలా తోరణం క్రింద నుండి పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొల్లపల్లి తాతాజీ (పెదబాబీ) పలువురు ధర్మకర్తలు పాల్గొన్నారు.అలాగే దుర్గాడ గ్రామంలోని శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారికి పౌర్ణమి ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం 3 గంటల నుండి సర్వ దర్శనాలు కల్పించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు,దత్తు సోదరులు అమ్మవారికి, స్వామివారికి



ఏకకాలంలో పంచామృతాలు పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని జటా జూటా దారి గా అలంకరణ చేసి వివిధ రకాల పుష్పాలతో వైభవంగా అలంకరించి నీరాజనం మంత్ర పుష్పములు సమర్పించారు .ఆలయ శిఖరం పైన, రాజగోపురంపై చంద్రుడు దర్శనం కావడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామి వారి భజన కార్యక్రమాలు మంగళవారం వరకు కొనసాగుతాయని అనంతరం అన్న సమారాధన చేయనున్నట్లు ఆలయ కమిటీ



సభ్యులు తెలిపారు.అలాగే తాటిపర్తిగ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అపర్ణ సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే సహస్రనామ కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితులు ఆకొండి వెంకటేశ్వర శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి ప్రభాకర శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కుంపట్ల సత్యనారాయణ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పరివేక్షించారు.

# అరబిందో పై కోనలో ఉద్యమ భేరి ఒప్పందాల అమలకు డిమాండ్

## కలెక్టర్ కు యనమల రాజేష్

ప్రజా భూమి తుని

అరబిందో ఫార్మా కంపెనీ వెదజల్లే విషతుల్య వాయువు, రసాయనిక వ్యర్థ పదార్థాల వల్ల కాలుష్య ముప్పు కోన కొంప ముంచేలా ఉందని, తొండంగి మండలంలోని కోన గ్రామాల ప్రజల అభద్రతా భావం నెలకొంది.అరబిందో వెనుక ఉన్న ప్రమాద ఘంటికలపై తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత యనమల రాజేష్ కలెక్టర్ ముందుకు తీసుకెళ్లారు.ఈమేరకుకోన గ్రామాల పెద్దలతో కలిసి యనమల రాజేష్ కలెక్టరకు వినతిపత్రం అందజేశారు.వీటితోపాటు పోలవరం నిర్వాసిత గ్రామమైన కుమ్మరిలోవ కాలనీ వాసుల సమస్యలపై కూడ రాజేశ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు.వీటిపై కలెక్టర్ సానుకూలత వ్యక్తం చేశారు అరబిందో ఫార్మా కంపెనీ వల్ల ఏవీ నగరం,పెరుమాళ్ళపురం, కోదాడ పంచాయితీల్లో ఉద్యమ సెగలు రేపుతున్నాయి.ఫార్మా కంపెనీ నుంచి విడుదలవుతున్న వాయువు, పెద్ద పెద్ద శబ్దాల వల్ల ప్రభావిత గ్రామాలకు కంటిమీద కునుకు కరువైంది. అంతేకాదుదుర్గంధ భరితమైన దుర్వాసన వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు.వీటికి తోడు



మత్స్య సంపద కనుమరుగైయ్యే ప్రమాదం ఉందని గంగపుత్రుల ఆందోళన.ఫార్మా ద్వారా విడుదల అవుతున్న రసాయనిక వ్యర్థాలు సాగరంలో కురుస్తుండడం జాలర్లను కలవర పరుస్తోంది ఈసమస్యలన్నింటినీ సవివరంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళిన రాజేష్ ప్రజలతో కుదుర్చుకున్న ఒప్పందాలను అరబిందో అమలు చేయాలని కోరారు

# అసెంబ్లీ సాక్షిగా రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పిన మంత్రి సుభాష్!

**కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.**
**కర్నూలులో 100 పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు.**
**మరో 7 ఆసుపత్రులకు స్థలాలు కేటాయింపు .**
**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ వెల్లడి.**

ప్రజాభూమి, రామచంద్రపురం .

తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, తమ గుండెల్లో పెట్టుకుని ఆశీస్సులు అందించిన రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. అసెంబ్లీ సాక్షిగా, రాష్ట్ర మంత్రివర్గం కొలువుతీరిన నిండు సభ వేదికగా మంత్రి తన ప్రజలపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా దేవాలయంగా భావించే అసెంబ్లీలో ప్రజల పక్షాన వాణి వినిపించేందుకు అవకాశం ఇచ్చిన సొంత నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్మిక శాఖ ప్రగతి, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పై మంత్రి సుభాష్ ఈరోజు అసెంబ్లీలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమం, వారికి అమలు చేస్తున్న సంక్షేమంపై దృష్టి సారించామని మంత్రి వివరించారు. కర్నూలులో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, తణుకులో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అచ్యుతాపురంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఇటీవల శంకుస్థాపన చేశామన్నారు. అలాగే గుంటూరు,పెనుగొండ, నెల్లూరు, శ్రీకాకుళంలో



ఆశుపత్రుల నిర్మాణానికి స్థలాలు మంజూరు చేసామన్నారు. ఈఎస్ఐ కార్పొరేషన్ కు అప్పగించిన విజయవాడ దగ్గర లోని గుణదల ఆసుపత్రిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నా మన్నారు. గత వైసిపి పాలనలో రూ.616 కోట్లు నిధులు ఉన్నప్పటికీ కార్మికుల సంక్షేమానికి వినియోగించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 14 లక్షల 50వేల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ ఉన్నారని, ఆ సంఖ్యను 25 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈఎస్ఐ నిబంధనల ప్రకారం 20 వేల మంది కార్మికులు ఉన్నచోట మాత్రమే 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసే అవకాశం ఉందని, తణుకులో 12,610 మంది మాత్రమే ఉన్నారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తణుకు పరిసర ప్రాంతాల్లో పలు పరిశ్రమలు, చేపల చెరువులు ఎక్కువగా ఉన్నందున కార్మికుల కోసం ఆ ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. గత ప్రభుత్వం కార్మిక శాఖను నిర్వీర్యం చేసి, గాలికి వదిలేసిందని మంత్రి సుభాష్ ఎద్దేవా చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. పదిమంది దాటి పనిచేసే ప్రతి ప్రాంతం కార్మిక శాఖ పరిధిలోకి వస్తుందని, కొన్ని విభాగాల యాజమాన్యాలు కార్మికుల వివరాలు వెల్లడించడం లేదన్నారు. తద్వారా కార్మికులు తమ హక్కులను కోల్పోతున్నారు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చాలామంది కార్మికులు మృత్యువాత పడ్డారని విచారం వ్యక్తం చేశారు. పూర్వ పరిస్థితి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.బాలలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపకారం చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ హెచ్చరించారు.

# అక్నూ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ లో ఘనంగా బిర్సాముండా జయంతి

ప్రజాభూమి, కాకినాడరూరల్

ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎం.ఎస్. ఎన్ పీజీ క్యాంపస్ ప్రాంగణంలో శుక్రవారం బిర్సా ముండా 150వ జయంతిని ప్రోగ్రాం కన్వీనర్ డా ఎల్ మధు కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పోచయ్య మాట్లాడుతూ వేదకాలం నుండి రామాయణ భారత కాలం వరకు వికసించిన భారతీయ సంస్కృతిని వారసత్వంగా స్వీకరించిన గిరిజనులు నేటికీ ఆచార సంప్రదాయలు పాటించటం విశేషమన్నారు. భాష, యాస, కట్టు, బొట్టు కోసం అలాగే అడవి, చెట్టు పుట్ట, నీటి రక్షణ కోసం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమించిన నవ యువకుడు బిర్సా ముండా అందరికీ ఆదర్శమన్నారు. అలాగే గిరిజనులు తమ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వ్యవస్థ వికాసానికి కృషి చేయాలని కోరారు.మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ తర తరాలుగా వికసించిన గిరిజన గ్రామీణ స్వావలంబాన పద్ధతులను ప్రజాస్వామ్య వ్యవస్థ గా పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగంలో ప్రస్తావించారని పేర్కొన్నారు. సీనియర్ అధ్యాపకులు డా నాని బాబు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు బిర్సా ను ఆదర్శంగా తీసుకుని మానవతా



విలువలు పాటిస్తూ జీవితంలో ఉన్నత దశలో చేరుకుని దేశసేవలో భాగస్వామ్యులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా అజయ్ రతన్,నదీమ్, డా స్టీఫెన్, డా హారిక, వరప్రసాద్, డా హరిబాబు, మనికంటేశ్వరారెడ్డి డా అప్పారావు, డా శ్రీదేవి, మనోజ్, డా గోపి ,శ్రీనివాస్, డా హేమలత, డా విజయశ్రీ,డా ఉమారజిత బోధనేతర సిబ్బంది శ్రీనివాస్ , సూరిబాబు,హరిబాబు, సత్తిబాబు, సంతోష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో పోటెత్తిన శివాలయాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం

కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అంటే కార్తీక మాసంలో శుక్ల పక్షములో పున్నమి తిథి కలిగిన 15వ రోజు, కార్తీకమాసంలో పౌర్ణమి రోజు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు, అట్టి పర్వదినం సందర్భంగా మండలంలోని వడ్డిగూడెం గ్రామంలోని సతీ పార్వతీ రుద్ర కోటేశ్వర స్వామి పురాతన దేవాలయం, రేఖపల్లి గ్రామంలోని శివాలయాల వద్ద శుక్రవారం భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. ఈ కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళా భక్తులు వేకువజామున పవిత్ర గోదావరి శబరి నదుల సంఘం తీరంలో స్నానాలు ఆచరించి గోదావరిలో దీపాలను వదిలారు అలాగే పొట్టి గూడెం శివాలయంలోనూ రేకపల్లి శివాలయంలోనూ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు. అలాగే ఆలయం వద్ద భక్తులు దీపాలను వెలిగించి ఈ వేడుకను వైభవంగా జరుపుకున్నారు. ఈ పౌర్ణమి రోజున శివాలయాల్లో రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు దరి చేరుతాయని, ఇందులో భాగంగా మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకాలను చేయించి నట్లయితే కోటి జన్మల పుణ్యఫలం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు, ఇది మహా శివరాత్రితో సమానమైన పుణ్యదినం, ఈ పర్వదినాన్ని "త్రిపురి పూర్ణిమ", "దేవ దీపావళి" అని కూడా అంటారు. మహాభారత



కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానారకాలుగా హింసిస్తున్న తారకాసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వెయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి, ఇటు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈ రోజున దీపం వెలిగిస్తే మనం తెలిసీ తెలీక చేసే పాపాలన్నీ హరించుకుపోతాయి, కార్తీక సోమవారాల్లో, కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు. ఈ కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని మండలంలోని భక్తులు వైభవంగా ఘనంగా నిర్వహించారు.

## ద్రాక్షారామం శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన!

ప్రజాభూమి రామచంద్రపురం



తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ద్రాక్షారామ శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ మేరకు శుక్రవారం ఈకార్యక్రమానికి ఉపాధ్యాయురాలు సిహెచ్ రత్న పద్మావతి ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా జ్ఞానవంతులు కావచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయాధికారి ఎం.వి సూరిబాబు,గణిత ఉపాధ్యాయులు డి సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోవ రోజు పుస్తక ప్రదర్శన - జిల్లా గ్రంథాలయాధికారి జి. శ్రీదేవి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయాధికారి జి. శ్రీదేవి. తెలిపారు .శుక్రవారం శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయము, రాజమహేంద్రవరం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకి ముఖ్య అతిథిగా డా కర్రి రామారెడ్డి హాజరయ్యారు..ఈ ప్రదర్శనలో గ్రంథాలయంలో గల తాళ పత్రాలు, తామ్ర శాసనాలు, విలువైన గ్రంథాలను, చేతివ్రాత ప్రతులు మరియు వివిధ వ్యక్తుల జీవిత చరిత్ర పుస్తకాలు అందరికీ ఉపయోగపడే వివిధ పుస్తకాలను ఉంచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు కర్రీ రామారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించు కోవాలని, తద్వారా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ వికాసం పుస్తక పఠనం ద్వారానే అలవడుతుందన్నారు. అందుచేత ప్రతి ఒక్కరు చదువు అనేది ఒక యజ్ఞంలా భావించాలని చదువు అనేది జీవితంలో ఒక భాగం కావాలని అందుకు ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ప్రసాదుల హరి బహుకరించిన అట్టలు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు చదువుకునే విదార్థినీ విద్యార్థులకు కర్రీ రామారెడ్డి గారి చేతులమీదుగా పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీమతి జి.శ్రీదేవి, సిబ్బంది మరియు విధ్యార్థినీ విద్యార్థులు పాఠకులు పెద్దసంఖ్య లో పాల్గొని విజయవంతం చేశారు.

## చింతూరు చట్టి జంక్షన్ నందు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్

ప్రజాభూమి చింతూరు



శ్రమదానం కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ అపూర్వ భరత్,ఐఏఎస్, సబ్ కలెక్టర్ ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ చింతూరు వారు చట్టీ జంక్షన్ నందు పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ వారు అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శుక్రవారం శ్రమదానం కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొని ప్రజలను కూడా పాల్గొనే విధంగా చూడాలి అని చెప్పియున్నారు . అనంతరం చట్టి గ్రామం నందు షాపు యజమానులతో షాపుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం మన అందరి బాధ్యత అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంపన పల్లి మోహన్ , చింతూరు, ఇఓ పిఆర్& ఆర్ డి బుచ్చిబాబు ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ , శ్యామ్ , ఏపీవో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ , చింతూరు ప్రసాద్ , పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది మరియు వైద్య సిబ్బంది చింతూరు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనటం జరిగినది.

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడలోని డీ కన్వెన్షన్ హాల్ వద్ద డిసెంబర్ పదో తేదీన జరిగే అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను శుక్రవారం కమిషనర్ భావన ఐఏఎస్ ఆవిష్కరించారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ సభ్యులు శుక్రవారం కమిషనర్ భావనను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, ఒడిశా రాష్ట్రాల నుంచి సమాజానికి విశేష సేవలు అందించిన 100 మంది ప్రముఖులను అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సత్కరించనున్నామని, ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని కమిషనర్‌ను కోరారు.

## తొండంగి డివిఎస్ లిమిటెడ్ కంపెనీ వితరణగా జిజిహెచ్ కు 20 వీల్ చైర్లు బహుకరణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తొండంగికి చెందిన డివిఎస్ లిమిటెడ్ కంపెనీ 20 వీల్ చైర్లు బహూకరించారు. వీటిని రోగుల సౌకర్యార్థం వాడాలని కోరారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డా.ఎంపీఆర్. విఠల్ వీటిని స్వీకరించి కంపెనీ ప్రతినిధులు సీనియర్ మేనేజర్ ఆర్.సుధాకర్, సూపర్వైజర్ ఎన్. బాలక్రిష్ణ, తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఆర్ఎంవో డా.వై.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా బిర్సా ముండా ఒక మైలురాయి.

### జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో బిర్సా ముండా ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అతని చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, డిఆర్ఓ టి సీతారామమూర్తి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జార?ండ్ లోని కుంతీ జిల్లా, ఉలిహాతు గ్రామంలో 1875 వ సంవత్సరం నవంబర్ 15 తేదీన జన్మించారన్నారు. ఆహొ బట్టు గ్రామంలో తన మామ ఇంట్లో ఉంటూ చదువుకున్నాడని, 1894 అక్టోబర్ 1న బిర్సా ముండా, ముండాలందరినీ సమీకరించి, బ్రిటిష్ వారి నుండి పన్ను మాఫియాకోసం ఒక ఉద్యమాన్ని ప్రారంభించాడని తెలిపారు. పేదల పక్షాన నిలబడి పలు పోరాటాలు చేశాడని, 1900 సంవత్సరం ఫిబ్రవరి 3న బిర్సా ముండా ని కూడా బ్రిటిష్ వారు అరెస్టు చేశారని, జూన్ 9న 1900 సంవత్సరమున బిర్సా ముండా, తుది శ్వాస విడిచాడన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిస్వార్ధంగా పోరాడి, స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించారన్నారు. సామాజిక సేవే లక్ష్యంగా అనాథశరణాలయాను, విద్యాసంస్థలను స్థాపించాడని పేర్కొన్నారు. "భారతదేశ స్వాతంత్ర్య సమరం" అనే గ్రంథాన్ని రచించాడు..జాతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్తగా, రచయితగా కూడా ప్రసిద్ధి చెందాడని పేర్కొన్నారు. రాంచీలోని విమానాశ్రయానికి బిర్సా ముండా విమానాశ్రయముగా పేరు పెట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో టి. సీతారామమూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్.జ్యోతి జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహా రహిత మండలంగా కాజులూరు!మండల అబివృద్ధి అధికారి రాంబాబు

ప్రజాభూమి, రామచంద్రపురం



కాజులూరు మండలాన్ని బాల్యవివాహాలు లేని మండలంగా చేయాలని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు అదికారులకు సూచించారు.ఈమేరకు శుక్రవారం మండలస్థాయి బాల్యవివాహ నిరోధక కమిటీ , బాలల హక్కుల సంరక్షణ కమిటీ సంయుక్తంగా .స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశ మందిరంలో శిశు సంక్షేమ శాఖ, ఐ సి డి యస్ ప్రాజెక్ట్ తాళ్లరేవు,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సి డి పి వో వి మాధవి ఆదేశాలు మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు అధ్యక్షతన మండలస్థాయి బాల్యవివాహనిరోధక, పర్యవేక్షణ కమిటీ, బాలల హక్కులు , సంరక్షణ కమిటీ ,ప్రభుత్వం జారీచేసిన జీవో పై అన్ని ప్రభుత్వశాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసమావేశంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు మాట్లాడుతూ నేటిసమాజంలో బాలలపట్ల వివక్షత తీవ్ర రూపందాల్చిందని బాల్యవివాహాలు, బాలలపైవేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని తెలియజేశారు. మండలంలో బాల్యవివాహాలు నిరోధించడానికి మండలస్థాయి అధికారులతో బాల్యవివాహ నిరోధక కమిటీని బాలల హక్కుల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండలంలో ఏగ్రామంలోనైనా బాలలసమస్యలగురించి సమాచారం అందితే ప్రభుత్వశాఖల అధికారులు అందరం కలిసి ఆ బాలల సమస్యలను పరిష్కరించి బాలల హక్కులను కాపాడుదామని తెలియజేశారు. జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూబాల్య వివాహాలు చేయడం వల్ల లైంగిక దోపిడీ, దాడికి గురవుతారని చిన్న తనంలో గర్భం దాల్చడం, మాతృ శిశు మరణాలు సంభవిస్తాయని జన్మించే శిశువు అంగవైకల్యంతో జన్మిస్తారని , పౌష్టికహార లోపం, రక్త హీనత సమస్యలు, మానసిక వేధింపులు గురవుతారని, ఎవరైనా బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన సహకరించిన వారిపై చట్ట పరమైన చర్యలు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందాన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపర్ వైజర్లు హెచ్ .బి .మాణిక్యాంబ,పి.వి కనకరత్నం ,రెవిన్యూ అధికారులు, గ్రామ పంచాయితీల కార్యదర్సులు ,పోలీస్ సిబ్బంది,మహిళా సంరక్షణ కార్యదర్సులు, పాల్గొన్నారు.

## కాకినాడ అపోలో ఆసుపత్రిలో అరుదైన చికిత్స.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అపోలో హాస్పిటల్స్ కాకినాడలో అరుదైన చికిత్స విజయవంతంగా నిర్వహించామని యూనిట్ హెడ్ ఐ.వి.రమణ వెల్లడించారు.అత్యంత ప్రమాదకర టాగి (ట్రాన్స్ క్యాథటిక్ అరోటికల్ ఇన్ఫలంటేశన్ )అనే శస్త్ర చికిత్సను కాకినాడ అపోలో ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ టి.వెంకటేశ్వరా(రావు (కార్డియాలజీ ),డాక్టర్.జి.సంజీవ్ కిషన్.(కార్డియాలజీ),డాక్టర్. నాగేశ్వరావు.(ఏనాస్తిషియా) 9 మంది బృందంతో కలిసి విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తిచేశారని ఆయన తెలిపారు.రాష్ట్రంలోనే మొదటిసారిగా ఈ శస్త్ర చికిత్సను 74 సంవత్సరాల వయస్సు గల పేషంట్ సేనాపతి రాఘవులు పిఠాపురం మండలానికి సంబధించిన వ్యక్తి టాగి (ట్రాన్స్ క్యాథటిక్ అరోటికల్ ఇన్ఫలంటేశన్ ) అనారోగ్యంతో బాధ పడుతున్నాడని,గుండెకు సంబంధించిన సమస్య కావడం, మొదటి సారి ఈయనకు బైపాస్ సర్జరీ కూడా జరగటంతో ప్రమాదకర పరిస్థితిలో సుమారు మూడు గంటలకు పైగా సమయం తీసుకుని ఈ చికిత్స చేయడం జరిగిందన్నారు.గుండెలో ముసుకుపోయిన రంధ్రాలను క్లీన్ చేసే శస్త్రచికిత్సను తొడ కండరాల నుంచి పరికరాలు పంపించి విజయవంతంగా పూర్తిచేయడం జరిగిందన్నారు.ఇది హై రిస్క్ తో కూడుకున్న ఆపరేషన్ అని,ఆసుపత్రికి వచ్చే సమయంలో బాధితుడు చాలా క్రిటికల్ స్టేజ్ లో ఉన్నాడని,ఇప్పుడు చాలా ఆరోగ్యవంతంగా ఉన్నాడన్నారు.ఇప్పటివరకూ ఇతర రాష్ట్రాల్లో చేసిన ఆపరేషన్ మొదటి సారి కాకినాడలో మాత్రమే జరిగిందన్నారు.పేషంట్ తన అనుభవం వివరిస్తూ వైద్యులకు, అపోలో యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో డిజిఎమ్ కార్పోరేట్ మూర్తి,మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి రోజు పాత గేయ క్షేత్రంలో పుణ్య స్ధానాలు ఆశ్రయించిన భక్తులు.

### హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులతో మారుమోగిన శివాలయం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ మొదటి కాశీగా పిలవబడుతున్న రాజరాజేశ్వరి ఉమా కుక్కుటేశ్వర స్వామి వారు పదవ శక్తిపీఠం పురోహితిక దేవి అమ్మవారు దత్తాత్రేయుడు లో ఈరోజు కార్తీక పౌర్ణమి రోజున భక్తులు ఉదయం నుంచి కటికి ఉపవాసంతో ఆ పరమశివుడి జ్ఞానం సాయంత్రం వరకు ఉపవాసాలతో ఉంటూ పాత గయ కోనేరులో స్థానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివనామంతో హర హర మహాదేవ శంభో శంకర కార్తీక పౌర్ణమి పూజలు జరుపుకుంటారు స్వామివారికి కోరుకున్న కోరికలు తీర్చే కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన ఆ పార్వతీ పరమేశ్వరుని వేడుకుంటారు భక్తులు ఈరోజు కార్తీక పౌర్ణమి రోజు శ్రీ ఉమా కుక్కేశ్వర స్వామి క్షేత్రంలో జ్వాలాతోరణం కార్యక్రమం జరుగుతుంది పార్వతీ పరమేశ్వరులను పల్లకిలో మూడుసార్లు ప్రదక్షిణ చేస్తారు భక్తులు. జ్వాలాతోరణం వెలుగుతుండగా భక్తులు మూడు ప్రదర్శనలు చేస్తారు భక్తుల యొక్క నమ్మకం జోల తోరణం ప్రదర్శన చేస్తే చేసిన పాపాలన్నీ తొలగిపోయి అన్ని కాలం వస్తుందని ఆ పరమశివుడు ఆశీస్సులు ఉంటాయని భక్తులు యొక్క నమ్మకం. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అన్నవరం సత్యదేవుడు గిరిప్రదక్షిణలో టిఫిన్స్, వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ ఉచితంగా అందించిన భారతీయ ధర్మ పరిషత్ కాకినాడజిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రజా భూమి జగ్గంపేట



అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న రత్నగిరి ప్రదక్షణ కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజాము నుండి కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట రుచి హొటల్స్ అధినేత పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆటోలు వ్యాన్ల లలో టిఫిన్స్, కూల్ డ్రింక్స్, మంచినీళ్ల బాటిల్స్ అన్నవరం తరలించి అక్కడ భక్తులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు టీటీడీ పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో రత్నగిరి ప్రదక్షిణ కార్యక్రమం పాల్గొన్న భక్తులకు టిఫిన్స్, మంచినీళ్లు, కూల్ డ్రింక్స్ అందిస్తున్నామని ఈ కార్యక్రమంలో మా మిత్ర బృందం కూడా వచ్చి భక్తులకు టిఫిన్స్ ,మంచినీళ్లు, కూల్ డ్రింక్స్ అందజేయడంలో సహాయ సహకారాలు అందించారని ఆ సత్య దేవుడి దివ్య ఆశీస్సులు తో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని తెలియజేశారు. కబేలాలుకు వెళ్లే గోవులను సంరక్షించి గోవులను పూజించాలని సనాతన ధర్మం పాటిస్తూ ధర్మ మార్గంలో నడవాలని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ముచ్చుపల్లి వీర్రాజు, కురుమల్లి శ్రీను, రెడ్డి సాయి, ప్రసాద్, బాబి, భారతీయ ధర్మ పరిషత్ సేవకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీసమావేశాల్లోఅందరికీ నిరుద్యోగభృతి ప్రకటించాలి: పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పలుప్రభుత్వ ఉద్యోగ పరీక్షల నిర్వహణ వాయిదా పడటానికి కారణాలు ఏమైనప్పటికీరాష్ట్రం లో ఉన్నత చదువులు అభ్యసిస్తున్న విద్యావంతుల వెతలు తీవ్రంగా వున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఉద్యోగం పొందేవరకు నిరుద్యోగ పౌరులందరికీ కూటమి ప్రభుత్వం 3,000 రూపాయల ఆర్థిక భృతి ని ఇస్తామన్న హామీ మేరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేస్తే ఆత్మాభిమానంతో ముందడుగు వేసేందుకు దోహద మవుతుందన్నారు. జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సింహాచలం అన్నవరం ద్వారక తిరుమల ఇంద్రకీలాద్రి శ్రీకాళహస్తికాణిపాకం శ్రీశైలం దేవాలయాల్లో 600 మందికి వేదవిద్యధ్రువ పత్రంతో పాటుగా ఆధార్‌కార్డు ఏఉద్యోగం చేయడం లేదన్న స్వీయ పత్ర ఆధారంగా అర్హుల్ని గుర్తించి నెలకు 3వేల వంతున నిరుద్యోగ భృతి అందించే ప్రక్రియతరహా గానే డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన 20 లక్షల మందికి నిరుద్యోగ భృతి కల్పించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొలువుల శిక్షణకు 30వేల రూపాయలునుండి 70వేల రూపాయలు మెస్ హాస్టల్ కు 6 వేల రూపాయలు ఖర్చవుతోందన్నా రు. యువత నిరుత్సా హం కాకుండా ఉండేం దుకు సూపర్ సిక్స్ లో మొదటి హామీ గా వున్న నిరుద్యోగ భృతికి ప్రాధా న్యత ఇవ్వాలన్నారు.

# 19న పొదిలిలోజరిగేప్రకాశం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

## జిల్లా మహాసభల కరపత్రాలుడిగ్రీ కళాశాల ఆవరణలో ఆవిష్కరణ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా 20 వ మహాసభలు పొదిలిలో ఈనెల 19వ తేదీన జరుగుతున్నాయి ఈ మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలుపరచాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలలో వేలకు వేలు ఫీజులు కట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల ఇబ్బందులు గుర్తు పెట్టుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ నెల 19 వ తేదీన ప్రకాశం జిల్లాఏఐఎస్ఎఫ్మహాసభలు పొదిలిలో జరుగుతున్నాయని, ఈమహాసభలకు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు రామంజి, రాష్ట్ర సమితి సభ్యులు ఆంజనేయులు మార్కాపురం నాయకులు యూసఫ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలకు వీల్ చైర్బహూకరణ

## వీల్ చైర్ ను అందజేసిన సూర్య విద్యానికేతన్అధినేత బ్రహ్మానంద రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



గిద్దలూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు గిద్దలూరు పట్టణానికి చెందిన సూర్య విద్యా నికేతన్ అధినేత బ్రహ్మానందరెడ్డి వారి తండ్రి దప్పిలి ఈశ్వర్ రెడ్డి జ్ఞాపకార్థం రెండు వీల్ చైర్లను ఏరియా వైద్యశాల ఆర్ఎంఓ డాక్టర్ కడప రమణారెడ్డికి గురువారం ఆయన బహూకరించారు ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రోగుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం చేపట్టామని భవిష్యత్తులో పేద ప్రజల కొరకు పేద రోగుల కొరకు తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు ఆర్ ఎం ఓ డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ వైద్యశాలకు.వీల్.చైర్ .హూకరించడం అభినందనీయమని ఈ సందర్భంగా దాతలను అభినందిస్తున్నామని ఆయన అన్నారు.

# వీరభద్రాలయం తో పాటు శివాలయాల్లో కార్తీక పౌర్ణిమ వేడుకలు.

ప్రజా భూమి ,లేపాక్షి:





శిల్పకళా రామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయం తో పాటు మండల పరిధిలోని శివాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వీరభద్రాలయంలోని పాపనాశశ్వరుడు, దుర్గాదేవి, వీరభద్ర స్వామి, రామలింగం, హనుమ లింగం లతోపాటు మండల పరిధిలోని బిసల మానేపల్లి , కల్లూరు, కొండూరు, పాత లేపాక్షి పెద్ద చెరువు శివాలయం, తదితర గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో మహిళలు ఉపవాస దీక్షతో ఉదయం నుండి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శైవ సాంప్రదాయ రీతిలో నిర్మించిన లేపాక్షి వీరభద్రలయంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన పర్యాటకులు వేలాదిగా తరలివచ్చి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమారులు స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలను వెలిగించారు. భక్తిశ్రద్ధలతో పాపనాశైశ్వర స్వామి, పంచలింగాలను పూజించారు. అదేవిధంగా మండల పరిధిలోని శివాలయాల్లో ఉపవాస దీక్షతో మహిళలు కార్తీకదీపం వెలిగించి శివారాధన చేశారు. లేపాక్షి వీరభద్రాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా రాత్రి జ్వాలాతోరణ పూజను ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ నిర్వహించారు. జ్వాలాతోరణ పూజ వీరభద్రాలయంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లేపాక్షి వీరభద్రాలయంలో జరిగిన కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్భవతులకు వైద్య పరీక్షలు. పౌష్టికాహారాన్ని అందజేసిన ఆలయ చైర్మన్.

ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో 65 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి వారికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట చిరంజీవి మాట్లాడుతూ, గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు అమలు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సి హెచ్ ఓ సీతా మహాలక్ష్మి, పీహెచ్ఎం భాగ్య లక్ష్మమ్మ, వైద్య, ఆరోగ్య సిబ్బంది ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యారంగ కాషాయీకరణ, కార్పొరేటీకరణ విధానాలను ప్రతిఘటించాలి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యారంగ కాషాయీకరణ, కార్పొరేటికరణ విధానాలను ప్రతికటించాలని పి డి ఎస్ యుజాతీయ నాయకులు యు గనిరాజు పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి పి డి ఎస్ యుమార్కాపురం డివిజన్ జనరల్ కౌన్సిల్ నవంబర్ 15 న స్థానిక ప్రెస్ క్లబ్ (కామ్రేడ్ జార్జి జంపాల నగర్) లో జరిగింది.ఈ జనరల్ కౌన్సిల్ కు ముఖ్యవక్తగా విచ్చేసిన గనిరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న 950 యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వేలాది ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయకుండా యూనివర్సిటీ విద్యను సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగంలో అశాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదల్ల లోనికి చొప్పిస్తుందని,సైన్సు చారిత్రక పాఠ్యాం శాలను తొలగిస్తుందని అన్నారు. PDSU ఆవిర్భవించి 50 సంవత్సరాలు నిండాయని శాస్త్రీయ విద్య సాధన కోసం, సమ సమాజ స్థాపన కోసం విద్యార్థులు పోరాడాలని అన్నారు. కొఠారి కమిషన్ సూచించిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10%, రాష్ట్ర బడ్జెట్లో 30 %, జి డి పి లో 6% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రత్యేక హెూదా విభజన హామీల సాధన కోసం విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పర్యావరణవేత్త, మోటివేషనల్ స్పీకర్ ఎం.సజీవరాజు మాట్లాడుతూ విద్యార్థులుజాతీయత భావాలను పెంపొందిం చుకోని చదువుతోపాటు సమాజం కోసం ఉద్యమించాలని అన్నారు. పర్యావరణాన్ని, ప్రజల జీవితాలను నాశనం చేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిం చాలని అన్నారు.పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 5 నెలలు గడిచినా విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శిం చారు. పెండింగ్ లో ఉన్న తల్లికి వందనం నిధులను, 3800 కోట్ల, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను పీజీ విద్యకు దూరం చేసే 77 జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన పిడి ఎస్ యు ప్రకాశం జిల్లా అధ్యక్షులు మంద రాజు మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవ ుతున్నారని అన్నారు. మార్కాపురంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని మార్కాపురాన్ని జిల్లాగా వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ సభలో పిడి ఎస్ యు రాష్ట్రనాయ కులుకేనాగరాజు, షాహిద్,జిల్లా నాయకులు జెడ్.రాజేష్ కుమార్, తదితరులు ప్రసంగించారు. పిడి ఎస్ యు మార్కాపురం డివిజన్ నూతన కార్యవర్గం.చ మార్కాపురం డివిజన్ అధ్యక్షులుగా పి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా జెడ్. విజయ్,కార్యదర్శిగా బి జయపాల్,సహాయ కార్యదర్శిగా ఎంచిట్టిబాబు, కోశాధికారి గా టి దుర్గాప్రసాద్సభ్యులుగా అఖిల్,సంతోష్, హర్ష, వెంకటేశ్వర్లు,ప్రభాస్,దేవయ్య,ఇస్సాక్,జానీభాష,13మందితో డివిజన్కార్యవర్గాన్ని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పిడి ఎస్ యువిద్యార్థి ఉద్యమంలో అమరులైన కామ్రేడ్ జార్జిరెడ్డి ,జంపాల చంద్రశేఖరప్రసాద్, శ్రీపాదశ్రీహరి ,కోలాశంకర్, సాంబయ్య, వరహాలు, రంగవల్లి.వంటి అమరవీరులకు నివాళు లర్పించడం జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యా ప్రదాత గోవిందయ్య శెట్టి

## -ఘన నివాళులు అర్పించిన కళాశాల యజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎంతోమంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన విద్యా ప్రదాత దాసా గోవిందయ్య సెట్టి అని వక్తలు కొనియాడారు. పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్. కళాశాల వ్యవస్థాపకులు దాసా గోవిందయ్య శెట్టి 123వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆవరణలోని ఆయన విగ్రహానికి కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేవూరి చంద్రమోహన్, బైసాని రాంప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో కళాశాలను స్థాపించి గోవిందయ్య శెట్టి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. దేశ, విదేశాల్లో ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వ్యాపారవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, రాజకీయ నాయకులుగా, పోలీసు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని కొనియాడారు. పేద వర్గాలకు ఉచిత విద్యను అందించాలన్న సంకల్పంతో కళాశాలను స్థాపించారని, అదే స్ఫూర్తితో తాము కూడా కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఇంజనీరింగ్ విద్యను కూడా ఈ కళాశాలలో అందుబాటులోనికి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లు, యాజమాన్య కమిటీ ప్రతినిధులు ఈ కళాశాల పూర్వ విద్యార్థులే కావడం గర్వకారణమన్నారు. గోవిందయ్యశెట్టి ఆశయాలను సాగించేందుకు అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ ప్రతినిధులు దాసా సురేష్, రమేష్ బాబు, సత్యనారాయణ, ప్రిన్సిపాళ్లు జె ఎస్ వి ఎస్ ప్రసాద్, నాగేంద్ర కుమార్, అధ్యాపకులు రాజన్న, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పట్టు రైతులు, రీలర్లను ఆదుకోండి

## -ప్రోత్సాహకాలు ఇవ్వక పోవడంతో కర్నాటకకు తరలుతున్న పట్టు

## -విలేకరుల సమావేశంలో పట్టు రైతు సంఘం, రీలర్ల ఆవేదన

ప్రజాభూమి, హిందూపురంటౌన్



గత ప్రభుత్వాలు పట్టు రైతులను, పట్టు రీలర్లను పూర్తిగా విస్మరించాయని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పట్టు రైతులకు, పట్టు రీలర్లకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను విడుదల చేసి ఆదుకోవాలని పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి, సిల్క్ రీలర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. ఖాజా, ముస్తఫాలు కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు పట్టు రైతు, సిల్క్ రీలర్స్ అసోసియేషన్ నాయకులు వారి సమస్యలను వివరించారు. తొలత గతంలో ఎప్పుడు శాసన సభలో పట్టు రైతులు, రీలర్ల సమస్యలపై చర్చించ లేదన్నారు. అయితే మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శాసనసభలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం పై అతనికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్న సమయంలో పట్టు రైతులకు పండించిన పట్టుకు ఎం.ఎస్పి ధరలు నిర్ణయించాలని అప్పటి ముఖ్యమంత్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కోరడం జరిగిందని, అయితే ఎం.ఎస్.పి. ఇవ్వడానికి సాధ్యం కాదని చెప్పి పట్టు రై తులు పండించిన ఒక కిలో పట్టు కు రూ.50 ప్రోత్సాహకం అందిస్తామని, రీలర్లకు రూ.130 ప్రోత్సాహకం అందిస్తూ జిఓను విడుదల చేయడంతో పాటు ప్రతి మూడు మాసాలకు ఒక సారి నిధులు విడుదల చేశారన్నారు. అయితే రాష్ట్రం విడిపోవడం, అనంతరం 2014-2019 మధ్య కాలంలో ఏర్పడిన టిడిపి ప్రభుత్వం అంతంత మాత్రంగా ప్రోత్సాహకాలు విడుదల చేసిందన్నారు. 2019 ఎన్నికల సమయానికి రూ. 4కోట్ల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. అనంతరం 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురంలో జరిగిన ఎన్నికల సభలో జగన్ మోహన్ రెడ్డి పట్టు రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, ఇస్తున్న ప్రోత్సాహకాలను రూ.50 నుంచి రూ.100 వరకు పెంచుతామని, ఇతర హామీలను ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టు పరిశ్రమను పూర్తిగా విస్మరించిందన్నారు. 90 శాతం సబ్సిడీతో పట్టు రైతులకు ఇస్తున్న చంద్రికలు, ఇతర పరికరాలు ఇవ్వలేదన్నారు. దీంతో పాటు రైతులకు ఇస్తున్న స్పింక్లర్లతో పాటు రేషం షెడ్డు నిర్మాణానికి ఇస్తున్న రూ. 4లక్షలు సైతం ఇవ్వలేద న్నారు. ప్రోత్సాహకాలు విడుదల చేయాలని సుమారు 12 సార్లు ముఖ్యమంత్రిని కలవాలని విజయవాడ వెళ్లి సజ్జల రామకృష్ణ రెడ్డిని కలిసి సమస్యను పూర్తి వివరించి, ప్రోత్సాహకాలు విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని, అయితే ఎన్నికలు ముగిసినా పట్టు రైతులు, రీలర్ల సమస్యలను ఏ మాత్రం పట్టించు కోలేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా - ప్రోత్సాహకాలు రూ. 60కోట్లు విడుదల కావాల్సి ఉందన్నారు. ఒక్క హిందూపురంలోనే దాదాపు రూ.6కోట్ల వరకు బకాయి ఉందన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం బకాయి ఉన్న ప్రోత్సాహకాలు వి డుదల చేసి పట్టు రైతులను, రీలర్లను ఆదుకోవాలన్నారు. దీంతో పాటు షెడ్ల నిర్మాణానికి రూ.4లక్షలు ప్రభుత్వం ఇస్తోందని, అయితే షెడ్డు నిర్మాణానికి రూ.16 లక్షల వరకు ఖర్చు అవుతోందన్నారు. ఇందులో కనీసం రూ.8లక్షలు అయినా ఇవ్వాలన్నారు. దీంతో పాటు మన రాష్ట్రంలో ఇస్తున్న రాయితీలు అన్ని కర్నాటక ప్రభుత్వం పట్టు రైతులకు, రీలర్లకు ఇస్తోందని, ప్రస్తుతం ఆంధ్ర ఇవ్వక పోవడంతో ఇక్కడ పండించిన పట్టును ఈ ప్రాంత పట్టు రైతులు కర్నాటకకు తరలించి, అక్కడ పంటను విక్రయిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని పట్టు రైతులకు, పట్టు రీలర్లకు ఇచ్చే రాయితీలు ఇచ్చి ఆదుకోక పోతే పట్టు రీలర్లు పూర్తిగా నష్ట పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పట్టు రైతు సంఘం నాయకులు నవీన్, పట్టు రీలర్స్ అసోసియేషన్ నాయకులు ఎ. బాషా, దాదాపీర్, ఖలీల్, రహీం బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల వాహనాల తనిఖీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉ వ న్మ డి అనంతపురం జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించినట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి కొడికొండ చెక్ పోస్ట్ వద్ద సిబ్బందితో రహదారికి ఇరువైపులా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారి కర్ణాటక సరిహద్దున ఉండడంతో కర్ణాటక మద్యం అక్రమ రవాణా సాగే అవకాశం ఉందన్న అనుమానంతో వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు జవహర్, సుధాకర్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 17న ఉచిత మూర్ఛవ్యాధి చికిత్సా శిబిరం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి పట్టణంలోని ఆర్పీజిటి రోడ్డులో ఉన్న అల్ హిలాల్ పాఠశాల ఆవరణలో ఉచిత మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరం ఏర్పాటు చేసినట్లు జెవివి అధ్యక్ష, కార్యదర్శులు పి. రామకృష్ణ, డాక్టర్ ఇ. టి. రామ్మూర్తి లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ న్యూరాలజిస్ట్ వైద్య నిపుణులు గోపాళం శివనారాయణ హాజరవుతారన్నారు. మూర్ఛ వ్యాధిగ్రస్థులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నష్టపోయినరైతులకు నష్టపరిహారం ఇవ్వాలి భారత కమ్యూనిస్టు

## - పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలోని అరకటివేముల, సూరేపల్లి, చింతకుంట, కడవకల్లు, కంది కాపుల తదితర గ్రామాలలో గురువారం సాయంకాలం కురిసిన అకాల వర్షాలకి జొన్న, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, ఇతర పంటలు పూర్తిగా నేలకొరిగి నష్టపోవడం జరిగినది. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ ఇప్పటికే రైతులు అప్పుల ఊబిలో ఇరుక్కుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక ప్రక్క ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలను నిలబెట్టకుండా మీనవేశాలు లెక్క పెడుతూ మరో విధంగా ప్రకృతి వైపరీత్యం రైతులను పూర్తిగా ఇబ్బంది పెడుతున్నది. అదును తప్పి వచ్చిన వర్షానికి లక్షలాది రూపాయలు అప్పులు చేసి పంట సాగు చేసినారు. ఇలాంటి సమయంలో నిన్న సాయంకాలం కురిసిన వర్షానికి మొత్తం పంటలన్నీ కొన్ని గ్రామాలలో పూర్తిగా నూటికి నూరు శాతం పంటలు నష్టపోవడం జరిగినది. సిపిఐ పార్టీ నాయకులు, హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు తో కలిసి నష్టపోయిన పంటలను అరకటవేముల గ్రామంలో పరిశీలించడం జరిగినది, అలాగే మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులు నష్టపోయిన ప్రతి రైతు పొలాలను పరిశీలించి పంటల నష్టాన్ని అంచనా వేసి పంట నష్టపరహారం వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ ద్వారా డిమాండ్ చేయడం జరిగినది. అలాగే మన ముఖ్యమంత్రి పెట్టుబడి సాయం కింద రైతులకు 20 వేల రూపాయలు ఇస్తానని చెప్పి వాగ్దానం చేయడం జరిగినది ఆ వాగ్దానాన్ని వెంటనే అమలు చేసి పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ఈ ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘాల ద్వారా డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలోరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, శివారెడ్డి, అరకటవేముల గ్రామ శాఖ సిపిఐ శాఖ కార్యదర్శి ఓబుళపతి, బలరాముడు, నారాయణ, బాల కొండయ్య , అన్నయ్య, కుళ్లాయప్ప, రైతులు పాల్గొన్నారు.

# మండలపంచాయతీల అభివృద్ధి ధ్యేయం -జేడ్పీటిసి,ఎంపీపీ.ఎంపిడిఓ

ప్రజాభూమి ,వేముల




మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో ఒక ప్రణాళిక ప్రకారం పంచాయతీలను అభివృద్ధి చేయాలని మండలం జేడ్పీటిసి కోకటం వెంకట భయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి అన్నారు.వేముల లోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందుశు క్రవారం ఉదయం నుంచి సాయంకాలం వరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద మండలం లోని,ఎంపీపీ, జెడ్పిటిసి,ఎంపీటీసీ లకు, సర్పంచ్ లకు,మండల స్థాయి అధికారులకు,పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ను ఎంపిడిఓ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ముందుగా సమావేశం మందిరం లో మహాత్మ గాంధీ,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలనను ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ చేశారు.అనంతరం ఎంపిడిఓ మల్లికార్జున్ రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం జేడ్పీటిసి కోకటం వెంకట భయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి ప్రణాళికను తయారు చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.సర్పంచ్,ఎంపీపీ,జేడ్పీటిసి నిధులతో రాబోయే కాలంలో గ్రామాల రూపురేఖలు మరబోతున్నాయి అని అందుకు అనుగుణం గా మన గ్రామాల అభివృద్ధి కొరకు ఒక మంచి ప్రణాళిక తయారు చేసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లోఆర్డబ్ల్యూఎస్ డిఈ సాలన్న,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి,అగ్రికల్చర్ ఆఫీసర్ చెన్నారెడ్డి, పీఆర్ ఏ ఈ అబ్దుల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి, ఈవోపీఆర్డి పద్మావతి,సర్పంచ్ లు చెన్నారెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి, సాకే రమంజనమ్మ,నిర్మల,అర్జున్,వెంకట కృష్ణయ్య,శ్రీనివాసులు,నారాయణ స్వామి,చంద్ర, కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,పంచాయతీ కార్యదర్శి లు అల్లురయ్య,వెంకటేష్,సులోచన,హరి,నారాయణ స్వామి నాయక్, వీరయ్య,గురప్ప,రామాంజనేయ రెడ్డి,నిత్య,అంగన్వాడి సూపర్వైజర్ హసీనా,వెటర్నరీ డాక్టర్ శశికళ,సర్పంచ్ లు ఎంపీటీసీ లు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ధ్యాన మందిరం నిర్మాణంకు దేవాదాయ శాఖా మంత్రికి వినతి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపం లో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో ధ్యాన మందిరం నిర్మాణం కొరకు శ్రీకృష్ణ ఆలయ చైర్మన్ ఆర్ వి రమణ, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)లు దేవాదాయ శాఖ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆలయంలో ధ్యాన మందిరం నిర్మించేందుకు నిధులు కేటాయిం చాలని ఆయనను కోరడంతో ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు తప్పకుండా ఏర్పాటు చేస్తామని వారికి తెలిపారు.ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలోపోటెత్తిన భక్తులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం భక్తులు పోటెత్తారు. భక్తులకు సౌకర్యార్థం ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈ ఓ రమణ లు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునుంచే ఆలయానికి చేరు కొని దీపాలను వెలిగించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటా ్లడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారని ఆయన అన్నారు.ఎలాంటి అసౌకర్యం భక్తుల కలకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి

ప్రజా భూమి ముద్దనూరు



స్థానిక పోలీస్ స్టేషన్ జమ్మలమడుగు డివిజనల్ పోలీస్ అధికారి వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈయన గత రెండు రెండు రోజుల క్రితం కడప డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా యూజీ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు అనంతరం స్టేషన్ పరిధిలోని అధికారులతో సమావేశమై స్టేషన్ పరిధిలోని పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. అలాగే పెండింగ్ లో ఉన్న కొన్ని కేసులపై ఆరా తీసినట్లు తెలిసింది. స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు చట్ట పరిధిలోని నిబంధనల మేరకే అనుసరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ దస్తగిరి, ఏ ఎస్ ఐ శ్రీనివాసులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ కోదండ రామాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రదోషకాల సమయం అనగా సాయంత్రం నిమిషాల నుండి జ్వాలతోరణ ఆకాశదీపం కార్యక్రమము నిర్వహించారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పౌర్ణమి సందర్భంగా చంద్రునికి క్షీరాన్న నివేదనలు నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ దేవస్థానం వారు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ముత్యాల అలంకరణలో శ్రీ శ్యామలాంబ సమేతమల్లేశ్వర స్వామి..!

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డులో గలశ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగాఉదయం నాలుగు గంటలకు శివునికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం శివపార్వతులకు కళ్యాణోత్సవం గావించి గ్రామోత్సవం నిర్వహించారు.సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారికిఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఆర్. శివకుమార్ శర్మ అభిషేకముగావించిముత్యాల అలంకరణ నిర్వహించి సువాసన గొలిపే పుష్పాలతోఅలంకరించి భక్తులకు దర్శనఏర్పాట్లు చేశారు. అనంతరంఆలయ ఆవరణంలో సహస్ర దీపాలంకరణతో దీపోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ఉదయదారులుగా బొమ్మ రెడ్డికేశవరెడ్డి, చిన్నంగారి లావణ్య ,సత్యనారాయణ.పాల్గొన్నారు. వీరికి ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణా రెడ్డితీర్థప్రసాదాలు ఇచ్చిసత్కరించిరి.

## టిడిపి సభ్యత్వమే ప్రతి కుటుంబానికి భరోసా: మేకల తిరుమలరెడ్డి.

ప్రజా భూమి,రామచంద్రపురం



టిడిపి సభ్యత్వమే ప్రతి కుటుం బానికి భరోసా కల్పిస్తుందని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు శుక్రవారం మండల టిడిపి కార్యాలయంలో టిడిపి సభ్యత నమోదు పై మీడియా సమావేశము నిర్వహిం చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని అన్నిగ్రామాల్లో తెలుగు దేశం పార్టీ కొత్తగా సభ్యత్వం నమోదు. పాత సభ్యత్వాలు రెన్యూవల్, చేసుకోవచ్చున్నారు. .18సంవత్సరాలు వయస్సు కలిగిన ఓటు హక్కు కలిగిన టీడీపీ అభిమానులు, రాష్ట్ర అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవచ్చున న్నారు. టిడిపి సభ్యత్వం నమోదుకొరకు ఓటర్ ఐడి, ఆధార్ నెంబర్, ఫోటో ఫోన్ నెంబర్ తో పాటు సభ్యత్వం రుసుము రూ.100 రూపాయ లు చెల్లించాలన్నారు.అదే జీవిత కాల సభ్యత్వం కావాలంటే లక్ష రూపాయలు చెల్లించాలని పేర్కొ న్నారు. వాట్సప్ యాప్ ద్వారా గాని, టెలిగ్రామ్ బాట్ ద్వారా గానీ,వెబ్సైట్ ద్వారా గాని సభ్య త్వం నమోదు చేసుకోవచ్చున్నారు. టిడిపిసభ్యత్వం కలిగిన ప్రతి కుటుంబానికి టీడీపీ భరోసా కల్పిస్తుందని ఆయన తెలియజేశారు. యువ నాయ కులు నారా లోకేష్ బాబు కార్య కర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు కుని 2014 సంవత్సరంలో ప్రమా దవశాత్తు మరణించిన వారికి 2లక్షల ప్రమాదభీమా మొత్తాన్ని 5లక్షలకు పెంచారని తెలిపారు. అదే విధంగా సభ్యత్వంతీసుకున్న కుటుంబ సభ్యులకు మరియు వారి పిల్లలకు విద్య,వైద్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్య శిక్షణను ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్, డివిజనల్ ఇన్చార్జిలు , వేగవంతం చేయాలని కోరారు.

## భూసార పరీక్షతోనే భూమిని బంగారంగా మార్చగలము: ఏవో స్రవంతి

ప్రజాభూమి, రామచంద్రపురం



భూసార పరీక్ష విధానంతోనే భూమిని బంగారంగా మార్చుకుని మనం పండించే పంటల్లో నుంచి అధిక ఆదాయం పొందగలరని రామచంద్రపురం మండలం వ్యవసాయ అధికారి శ్రీమతి స్రవంతి అన్నారు.మండలం లో గత ఖరీఫ్ సీజన్ లో భూసార పరిరక్షణ పథకం(బంగారు నేల - బంగారు పంట)క్రింద 440 భూసార పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం గంగిరెడ్డిపల్లి రైతు సేవా కేంద్రం లో భూసార పరీక్ష పత్రాలను రైతులకు ఆమె అందచేసారు. రైతులు కు భూసారా పరీక్షల వలన నత్రజని,భాస్వరం, పొటాషియం, జింక్, ఐరన్ మొదలగు వాటి లభ్యత తెలుస్తుంది అని వాటిని అనుసరించి రైతులు రబీ లో ఎరువులు ఎంత మోతాదు లో వేస్కోవచ్చునో ఒక అంచనాకు వచ్చి మంచి దిగుబడి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## యోగుల పర్వతంపై కార్తీక దీపోత్సవం: కార్తీకదీపం దర్శనం శివ కేశవుల దర్శనం

### శ్రీ ప్రతాప్ స్వామీజీ


ప్రజాభూమి, రామచంద్రపురం



కార్తీక మాసంలో వెలిగించే దీపం, దర్శనం, అభిషేకం, దానం అత్యంత పవిత్రమైనవని, ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజు దీపోత్సవం చేస్తే శివ కేశవులని దర్శించుకున్నంత పుణ్యం కలుగుతుందని, ప్రతి సంవత్సరం కార్తిక మాస పౌర్ణమి రోజున యోగుల పర్వతంపైసమస్త మానవాళి సుభిక్షం కొరకు కార్తీక మహా దిపోత్సవంలి చేస్తున్నామని శ్రీ ప్రతాప్ స్వామీజీ అన్నారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని యోగుల పర్వతంపై కార్తీక దీపాన్ని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వెలిగించారు . శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 1503 కిలోల ఆవు నెయ్యి,2007 మీటర్ల ఒత్తు, 6 అడుగుల రాగి ప్రమీదలో సుమారు 40 కిలోమీటర్లు కనిపించే మేరా కార్తీకదీపం ను వెలిగించారు . ఉదయం నుండి యోగుల పర్వతంపై ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామికి, శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, కార్తీకేశ్వరుడు అయిన శ్రీ బాల సుబ్రహ్మణ్యం స్వామికి నాగదేవతలకు పూజలు చేశారు . ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు .యోగులు పర్వతం పైకి వచ్చే భక్తులకు దారి పొడుగునా త్రాగునీరు, పర్వతంపై నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులందరూ ఈ దీప దర్శనంతో అజ్ఞానం అనే చీకటి నుంచి జ్ఞానమని వెలుగు జ్యోతులతో నిత్యం భక్తిశ్రద్ధలతో ధర్మ మార్గంలో జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్తీక దీపం కార్యక్రమంలో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో అన్నదానం.!

ప్రజాభూమి,చంద్రగిరి:



తుమ్మలగుంటపరిధిలోని టిటిడి కాలనీ, లక్ష్మీ శ్రీనివాస నగర్,ఎస్వీ డైరీ ఫామ్ఎదురుగా శ్రీ భ్రమరాంబికమల్లికార్జున దేవాలయంలోకార్తిక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకము పంచామృత అభిషేకము నిర్వహించి సువాసనలు గులిపే పుష్పాలతో శింగారించిధూప, దీప,నైవేద్య కర్పూర హారతులు ఇచ్చి దర్శిన ఏర్పాట్లుగావించిరి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామివారిని దర్శించుకొని మ్రొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నితిన్ అనే భక్తుడిచే అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. సుమారు 700 మంది పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెంగారెడ్డి, ఉమాపతిరెడ్డి, ఉమా మహేశ్వరరావు, బాలయ్య, సుబ్బారావు,ఆలయ మేనేజర్ లీలా ప్రకాష్, ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి ,ధర్మేంద్రస్వామి ,వంశీ స్వామిభక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం గావించిరి. ఈ ఆలయమునందు శ్రీశైలంతరహాలో స్పర్శ దర్శనం చేసుకోవచ్చని ఆలయధర్మకర్తలుతెలిపారు.

## శనగ పంటలు లో మీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలి - ఏవో వెంకటకృష్ణారెడ్డి


ప్రజా భూమి ముద్దనూరు



శనగ పొలాల్లో నీరు నిలబడకుండా నీరు బయటకు పోయేందుకు మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలని ఏవో వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన రైతులకు మాట్లాడుతూ పంటలో నీరు నిలబడితే వేరు కుళ్లి పోయి మొక్కలు చనిపోతాయి.కావున రైతులు పల్లపు(తగ్గు) ప్రాంతంలో నీరు నిలబడకుండా ప్రతి ఒక్కరు మురుగు కాలువలు తీసి నీరు బయటకు పంపాలి అని సూచించారు.శనగ పంట సున్నితముగా ఉంటుంది అని కావున అధికారుల సూచనలు పాటించాలి అని తెలిపారు.భూమి లో తేమ ఆరిన తర్వాత 19.19.19. అనే నీటిలో కరిగే ఎరువును లీటరు నీటికి 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని కోరారు.నిన్న కురిసిన వర్షం ఈ రోజు ఉదయం వరకు వచ్చిన రిపోర్ట్ ప్రకారం 14.2%వీవీ% వర్షపాతం పడింది అని తెలిపారు.రైతులకు ఈ వర్షంతో ఎంతో ఊరట కలిగి మంచి దిగుబడులు రావడానికి ఆస్కారం ఉందని తెలిపారు.ఏది ఏమైనా సకాలంలో మంచి వర్షం రావడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు.

## కళ్యాణ మండపం స్థలం కొరకు బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్తా - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



బలిజ సంఘం కళ్యాణ మండపం నిర్మాణం చేసుకొనేందుకు ప్రభుత్వ స్థలం మంజూరు కోసం పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. కార్తీక మహోత్సవాల్లో భాగంగా స్థానిక బలిజ వీధిలో ఉన్న గౌరి దేవి ఆలయంలో 5 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా సంఘం పెద్దలు ఆహ్వానం మేరకు టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి దంపతులు గౌరి దేవి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు యడాల రామా, ఎద్దుల రాములు కలిసి బలిజ సంఘం కళ్యాణ మండపం ఏర్పాటు చేసుకొనేందుకు స్థలం మంజూరు చేయించాలని టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డిని కోరారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో కళ్యాణ మండపం కోసం ప్రభుత్వం స్థలాన్ని చూపించడం జరిగిందని అయితే ఆ స్థలం మంజూరు కాలేదని బలిజ సంఘం నాయకులు తెలిపారు. టిడిపి ప్రభుత్వ పాలనలో నైనా కళ్యాణ మండపం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయించాలని కన్వీనర్ ను వారు కోరడం జరిగింది. కళ్యాణ మండపం ఏర్పాటుకు పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకోని పోయి స్థలం మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని కన్వీనర్ రామ మునిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు తులసి, వెంకట్, బాబా, నామా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజభూమి, పులివెందుల

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు శిల్పారామ పరిపాలన అధికా రి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శిల్పారామం లో డి.మల్లా రెడ్డి కె.మోహన్ రెడ్డి, శ్రీ లక్ష్మీ ఫైనాన్స్, ఎం ఆర్ క్రియేటివ్ శ్రీగంధం ఫాంలాండ్స్ వారి సౌజన్యంతో మాష్టర్ సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి చిన్నారులచే జానపద,వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## భైరవేశ్వర స్వామిని దర్శించుకున్న బీటెక్ రవి దంపతులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం వేముల మండలం నల్లచెరువు పల్లె గ్రామ సమీపంలో ఉన్న మోపూరి భైరవేశ్వర స్వామి ఆలయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ఆయన సతీమణి లతా రెడ్డి, సోదరులు మారెడ్డి జయ భరత్ రెడ్డి , మారెడ్డి జోగిరెడ్డి లు స్వామివారిని దర్శించుకునిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దంపతులతో శివునికి పాలాభిషేకం, పుష్పాభిషేకం చేశారు.అంతకు ముందుగా టిడిపి నాయకులు వారికి బాణాసంచాలు పేలుస్తూ ఘన స్వాగతం అనంతరం వారిని దుశ్శాలవాలతో, పూలమాల లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా గోపూజ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ సమీ పంలో ఉన్న బసవన్నకట్టలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గోపూజ కార్యక్రమంలో అంగడి నాగేంద్ర కుటుంబ సభ్యులు పాల్గొని గోమాతను ప్రత్యేకంగా పసుపు కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా గోవుకు పూజ చేయడం మన హిందూ సంప్రదా యంలో ఒక ముఖ్య భాగం అన్నారు.

## సిపిఎస్-జిపిఎస్-యుపిఎస్ పెన్షన్ విధానాలతో ఉద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకం:

ప్రజాభూమి పోరుమామిళ్ల:




1980 సంవత్సరం వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సరైన వేతనాలు ఉండేవి కావు. పదవీ విరమణ తర్వాత అందజేసే ప్రయోజనాలు కూడా అంతంత మాత్రంగానే ఉండేవి. తర్వాత కాలంలో ప్రభుత్వఉద్యోగ, ఉపాధ్యాయులు మరియు క్రీ"శే.వీణా విజయరామ రాజు లాంటి సంఘనాయకులు పోరాటం ఫలితంగా జీవో. ఎమ్మెస్. నెంబర్.88 ను ఆర్థిక, ప్లానింగ్ శాఖ 26-3-1980 విడుదల చేసింది.ఈ ఉత్తర్యుల ప్రకారం పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులందరికీ గ్రాట్యుటీ, పెన్షన్,కమ్యుటేషన్ల పేరుతో కొంత మొత్తం డబ్బు అందుతూ వస్తుంది.అలాగే ఉద్యోగి మరణిస్తే అర్హతలు బట్టి ఒక్కరికి ఫ్యామిలీ పింఛను ఉండేది.దాంతో ఎలాగో లో బతుకును నెట్టుకొచ్చేవారు.అయితే ప్రభుత్వానికి ఈ విధానంతో భారంగా మారిందన సాకుతో సిపిఎస్-జిపిఎస్-యుపిఎస్ విధానాలు ప్రవేశ పెట్టారు.ఈ విధానాలతో సిపిఎస్ ఉద్యోగులకు ఒరిగేది ఏమీ లేదు.ప్రస్తుతం పింఛను ఫండ్స్ లో లాభాలు ఈవిధంగా ఉన్నాయి. ఎస్ బి ఐ పింఛను ఫండ్స్ 5.21,రిలయన్స్ ఫండ్స్ 5.37, ఐసిఐసిఐ ఫండ్స్ 6.69 లాభాలు ఉన్నాయి.ఇవన్నీ ప్రావిడెంట్ ఫండ్ పై ప్రభుత్వం చెల్లించే వడ్డీ శాతం కంటే తక్కువ.కాబట్టి సిపిఎస్ అభ్యర్థుల పెన్షన్ సొమ్ము పైన పేర్కొన్న ఫండ్స్ లో వారి అనుమతి లేకుండా జమ చేయడం వల్ల వారు త్రీవంగా నష్టపోతారు. పొరపాటునో గ్రహపాటునో సిపిఎస్ ఉద్యోగి మరణిస్తే వారి పి ఆర్ ఏ ఎన్ ఖాతాలో ఉన్న సొమ్ము తోనే సెటిల్ చేస్తున్నారు.కావున సిపిఎస్- జిపిఎస్- యుపిఎస్ పెన్షన్ విధానాలో ఎన్నో షరతులు,చికుముళ్ళు ఉన్నాయి.కాబట్టి ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వాలు పరమావధిగా భావించి సిపిఎస్ ఉద్యోగులకు పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్ టి యు సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు. సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.

## వైభవంగా ఒంటిమిట్ట కోదండ రాముడి కార్తిక పౌర్ణమి కళ్యాణం

ప్రజాభూమి ఒంటిమిట్ట:





రెండవ అయోధ్యగా పిలవబడే శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాల యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాలు నడుమ శుక్రవారం నాడు కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు ఆలయ పర్య వేశవులు టిటిడి అధికారుల సన్నిధిలో జరిగిన ఈ కార్యక్ర మంలో సీతమ్మ, రాములవారికి పట్టు వస్త్రాలు పుష్ప మాలికలు బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.



అర్చకులు ముందుగా భగవత్ అనుజ్ఞ,విశ్వసేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీత ధారణ,మధుపర్కం ,వస్త్ర సమర్పణ, కన్యాదానం జీలకర్ర బెల్లం, పూజలను శాస్త్రవేత్తగా నిర్వహించారు కార్తిక పౌర్ణమి వేల జరిగే జానకిరాముల పరిణయాన్ని కనులారా తిలకించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నాయన ఆనందకరంగా జరిగిన కళ్యాణోత్సవాన్ని చూసి ఆధ్యాత్మిక అనుభూతి పొందారు, జానకి రాముల కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు సీత అమ్మవారి జాకెట్టు కంకణాలను,అందజేశారు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వీణ రాఘవాచార్యులు, అర్చకులు శ్రావణ, ఆలయ సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి,నాయక్, వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీక పున్నమి వేళ.. దీప కాంతులతో ప్రకాశించిన శైవక్షేత్రాలు

ప్రజాభూమి పులివెందుల టౌన్

కార్తీక పౌర్ణమి వేళ శైవక్షేత్రాలు దేదీప్యమానంగా ప్రకాశించాయి. శివాలయాలపై దివ్వలు వెలిగించి భక్తులు పరవశించారు.కార్తీకమాసం పురస్కరించుకుని శివాలయాలలో భక్తులు పోటెత్తారు. వేకువ జామున నుంచి శివయ్య దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శివనామ స్మరణంతో శివాలయాలు మారు మ్రోగాయి. కార్తీక మాసంలో పౌర్ణమి రోజున ప్రత్యేకత ఉంటుంది. సూర్యోదయానికి ముందు సూర్య అస్తమయం తర్వాత శివాలయాలపై దీపాలను వెలిగించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రాచీన కాలం నాటి ఈ సంప్రదాయాలు నేటికీ భక్తులు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. ఈ క్రమములో పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర ఆలయం, మండల పరిధిలోని కోన గవేశ్వర స్వామి ఆలయం, పంచలింగాల కోన, అలాగే కణంపల్లి సమీపంలోని శ్రీ సిద్ధ లింగేశ్వర స్వామి ఆలయం, వేముల మండలం నల్లచెరువుపల్లి సమీపాన మోహనగిరిపై వెలసిన భైర క్షేత్రం, లింగాల మండలం పార్నపల్లి సమీపంలోని కోన మల్లేశ్వరాలయం, వేంపల్లి పంచాయతీ పరిధిలోని గవి మల్లేశ్వరాలయం, సింహాద్రిపురం మండలం రావుల కొలను పంచాయితీ పరిధిలోని శ్రీ భాను కోట సోమేశ్వర స్వామి క్షేత్రం,



తొండూరు మండల పరిధిలోని కన్యకచెలిమి, దేవరకోన, చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో వెలిసిన శివాలయం పైతర ఆలయాలల్లో భక్తుల కనిపించింది.

### కార్తీక పౌర్ణమికి ప్రత్యేకత

కార్తీక పౌర్ణమికి ప్రత్యేక పురాతన చరిత్ర ఉంది. పూర్వము తారకాసురుడు అను రాక్షసుడు ప్రజలను బాధించేవాడు. ఇలా ప్రజలను హింసిస్తున్నారన్న విషయం తెలుసుకున్న కార్తికేయుడు ఒకసారి తారకాసురుడిపై యుద్ధం ప్రకటిస్తాడు. ఈ యుద్ధంలో కార్తీక మాసంలో పౌర్ణమి రోజున తారకాసురుడిని కార్తికేయుడు సంహరిస్తాడు. ప్రజలను హింసిస్తున్నారన్న విషయం తెలుసుకున్న కార్తికేయుడు ఒకసారి తారకాసురుడిపై యుద్ధం ప్రకటిస్తాడు. ఈ



యుద్ధంలో కార్తీక మాసంలో పౌర్ణమి రోజున తారకాసురుడిని కార్తికేయుడు సంహరిస్తాడు. ప్రజలను హింసించిన తారకాసురుడు అంతమయ్యాడని భావించి అదే రోజున దీపాలు వెలిగించి సంబరాలు జరుపుకున్నట్లు పురాణాలు చెబుతున్నాయి. అదే రోజున శివుడు తాండవమాడినట్లు కథ వాడుకలో ఉంది. పరిణామ క్రమంలో కార్తీక పౌర్ణమి రోజున తారకాసురుడు సంపబడటం అదే రోజున శివాలయాలపై ఇళ్లపై దీపాలు వెలిగించడం జరిగింది. సనాతన ధర్మం ప్రకారం నేటికీ కార్తీక పౌర్ణమి రోజున భక్తులు శివాలయాలపై చిరుదివ్వలు వెలిగించడం చారిత్రక సంప్రదాయాలకు నిలువెత్తు దర్పణం పడుతోంది. పురాతన కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాలను కలకాలం ఇలాగే కొనసాగిద్దాం.

## విద్యుత్ డివిజనల్ ఆఫీస్ తరలి వెళ్లకుండా చూడండి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



గత కొన్ని దశాబ్దాలుగా ఒంటిమిట్ట మండలంలో ఉన్న విద్యుత్ డివిజనల్ ఆఫీస్ కడపకు తరలి వెళ్లకుండా ఇక్కడే ఉంచాలని కోరుతూ అమరావతిలోనిరాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారిని కలిసిన ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వీ రమణ మంత్రిగారికి విన్నవించుకున్నారు ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ రెండో భద్రాద్రి ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయం స్టేట్ ఫెస్టివల్ గా విరజుల్లుతుంది అలాంటి సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులకి ఇబ్బంది జరగకుండా స్థానికంగా డివిజనల్ ఆఫీస్ అందుబాటులో ఉంటే ప్రజలకు మరియు రైతులకు అందుబాటులో ఉంటుంది అని మంత్రి గారికి విన్నవించుకున్నారు అలాగే ఒంటిమిట్ట మండలం స్థానికంగా ఉండే విద్యుత్ డివిజనల్ ఆఫీస్ కడపకు తరలిపోకుండా చూడాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గారిని కోరారు ఒంటిమిట్ట మండలంలో విద్యుత్ డివిజనల్ ఆఫీస్ కడపకు తరలిపోవడంతో స్థానిక ప్రజానీకానికి ఇబ్బంది జరుగుతుంది.ఈ డివిజనల్ ఆఫీస్ ఒంటిమిట్ట మండలం మరియు సిద్ధవటం మండలాలకు సంబంధించిన ప్రతి పేద ప్రజలు రైతులకి అందుబాటులో ఉంటుంది కావున ప్రజల పక్షాన ఒంటిమిట్ట తల్లేసిన పార్టీ విద్యుత్ శాఖ మంత్రి గారికి తెలుగుదేశం పార్టీ ద్వారా తెలియజేసినారు. మంత్రిగారు స్పందించి సిఎండి సంతోష్ రావు గారికి ఫోన్ ( చరవాణి)ద్వారా మంత్రిగారు ఈ డివిజనల్ ఆఫీసు తరలిపోకుండా స్థానికంగానే ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రిగారు సీఎండీకి తెలిపినారు. వెంటనే మంత్రిగారు విద్యుత్ సిఎండి సంతోష్ రావు గారికి ఫ్యాక్స్ ద్వారా సమస్యను పంపినారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వి రమణ, యువ నాయకుడు ముద్దా కృష్ణారెడ్డి, బోడే రమణ,ఓబుల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెడుతూ టిడిపి సభ్యత్వ నమోదు చేయిస్తున్నారంటున్న వైసిపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో ప్రజలను టిడిపి సభ్యత్వం నమోదు చేయించుకోకుంటే సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతారని చెప్పి, మభ్య పెడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు అన్నారు. వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణం లో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమమని చెప్పకుండా పథకాల పేరుతో సభ్యత్వ నమోదు డబ్బులు తీసుకొని చేస్తున్నారని వారన్నారు. సభ్యత్వం నమోదు చేయకుంటే పథకాలు రావని ప్రజలకు చెప్పడంతో వారు భయపడి సభ్యత నమోదు చేయించుకుంటు న్నారని వారన్నారు. సభ్యత్వ నమోదు చేస్తే ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు వస్తుందని చెప్తున్నారు తప్ప పార్టీసభ్యత్వ నమోదని చెప్పడం లేదన్నారు. సభ్యత్వ నమోదు చేయకుంటే ప్రభుత్వ పథకాలు రావని ఇస్లాంపురం, జెండా మాను వీధి, అహోబిలాపురం,తదితర ప్రాంతాలలో టిడిపి నాయకులు చెప్తున్నారన్నారు. టిడిపి పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమమని ప్రజలకు తెలియజేసి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు రావని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. టిడిపిప్రభుత్వ సభ్యత్వ నమోదనే అని చెప్తే సభ్యత్వ నమోదు చేసేవారు టిడిపి పార్టీకి ఉండ రని పార్టీలో నాయకుల ఉనికిని కోల్పోతామని కార్యకర్తలతో ఈ విధంగా చేయించడం తగదన్నా రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, ఖాదర్ భాషా, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో భూ అక్రమాలపై రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు

**ఆర్డీవో స్థాయి అధికారిని నియమించండి**

**ఆక్రమణకు గురైన భూమిని పేదలకు పంచాలని విన్నపం**

**తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ వి రమణ.**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేట నియోజకవర్గంఒంటిమిట్ట మండలం. అక్రమణాలకు గురైన భూములను ఆర్డిఓ స్థాయి అధికారి చే విచారణ చేపట్టాలని ఆక్రమణకు గురైన భూమిని పేదలకు పంచిపెట్టాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వీ రమణ, బొడ్డే వెంకటరమణ మీరు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో భూ అక్రమాలు మరియు అసైన్డ్, ఫ్రీ హోల్డ్ భూములపై అన్ని పంచాయతీలలో భూ అక్రమాలు జరిగినాయి అని చెప్పి సర్వే నెంబర్లతో సహా మంత్రి గారికి అర్జీ ద్వారా నివేదిక అందించారు. మంత్రిగారు అందించి వెంటనే "కలెక్టర్ " గారికి ఫ్యాక్స్ ద్వారా తెలియజేసినారు చెప్పి హామీ ఇచ్చారు. మండల తెలుగుదేశం పార్టీ నాయకులందరూ మంత్రిగారిని ఒంటిమిట్ట మండలంలో ఆర్డీవో స్థాయి అధికారిని నియమించి భూ అక్కను మార్కులు నీకు తెలిచాలని.భూమిలేని వారికి అక్రమంగా ఆక్రమించుకున్న భూములను పేదలకు పంచి ఇవ్వాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రిగారిని కోరినారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వి రమణ, యువ నాయకుడు ముద్దా కృష్ణారెడ్డి, బోడే రమణ,ఓబుల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి విగ్రహాన్ని తకిన సూర్య కిరణాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలోనిశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శుక్రవారం గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాన్ని తాకిన సూర్యకిరణాలు ఈ అద్భుతాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకోవడం జరిగిందని ఆలయ అర్చకులు అనంతబొట్ల కౌశిక్ శర్మ పేర్కొన్నారు. కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోడం జరిగింద న్నారు. ప్రత్యేక అలంకారంతో అమ్మవారిని అలంకరించడం జరిగిందన్నారు. అనంతరం భక్తతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు విశ్వనాధుల ప్రసాద్, ఉపాధ్యక్షుడు తులసి సుధాకర్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో సక్రమంగా నీటి సరఫరా చేయాలంటూ సిబ్బందికి ఆదేశాలు

**ప్రజలకు నిత్యం అందుబాటులో మున్సిపల్ కమిషనర్ రాముడు**




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా అంతరాయం కలగకుండా చూడాలి అని మున్సిపల్ కమిషనర్ రాముడు సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి నామాల గుండు వద్ద గల నీటి సరఫరా మోటర్లను తనిఖీ చేశారు. సందర్భంగా మున్సిపాలిటీ పరిధి లోని అన్ని వార్డుల్లో ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలగకూడదని,నీటి సరఫరా కు అంతరాయం కలగకుండా సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ ధృవకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ఆయప్ప స్వామి ఆలయంలో పులివెందుల కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ రెడ్డి, తొండూరు నాయకులు వినోద్ కుమార్ రెడ్డి అయ్యప్ప స్వాముల ఇరుముడి కట్టించుకొని కొండకు వెళ్తున్న సందర్భంగా శుక్రవా రం ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్తీకమాసంలో ఆయప్ప దీక్ష వహించి శబరిమల యాత్ర చెయ్యడం చాలా మంచిదని తెలిపారు. ఆయప్ప భక్తులు కులమతాలకు అతీతంగా అందరు అయ్యప్ప స్వామి మాల ధరించి స్వామి వారి సేవ చేసుకోవడం గొప్ప విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## నష్ట పోయిన పంటను పరిశీలించిన శాస్త్ర వేత్తలు, అధికారులు



ప్రజాభూమి, పుట్లూరు.

గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మరియు ఈదురు గాలులకు పుట్లూరు మండలం అరకటవేముల గ్రామంలో దెబ్బ తిన్న మొక్క జొన్న పంటలను పరిశీలించారు. దాదాపుగా అరకరవేముల లో45 ఎకరాల మొక్క జొన్న పంట కంకి దశలో దెబ్బ తినిందని అంచనా వేశారు. రైతులు ఒక 20 రోజులలో చేతికి వస్తుంది అనుకున్న పంట ఇలా అయిపోయిందని అధికారులకు తెలియజేశారు. అలానే రేకులకుంట సీనియర్ శాస్త్ర వేత్త డాక్టర్ నారాయణస్వామి మొక్క జొన్న లో నీటినీ తీసివేసి 48 గంటల తర్వాత ఒక హెక్టార్ కు 5 కిలోల పొటాషియం నైట్రేట్ పిచికారి చేసుకుంటే పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. వర్షం వచ్చిన కారణంగా కత్తెర పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉందని తడి ఆరిపోయిన తర్వాత స్పైన్ టోరం అనే పురుగు మందుని ఒక ఎకరానికి 100 మిల్లీ లీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి వాడుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం సస్య రక్షణ శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ తెలిపారు. ప్రాథమిక నివేదిక గా 74 మంది రైతులు 213 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని అంచనగా ఏవో తెలిపారు. అరగట్టివేముల ,సూరేపల్లి, చింతకుంట, కడవకల్లు, కంది కాపుల గ్రామాలలో పంట నష్టం వాటిల్లినట్లు ఏవో కాత్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు డాక్టర్ నారాయణ స్వామీ, డాక్టర్ కిషోర్ రెడ్డి, పుట్లూరు మండల వ్యవసాయ అధికారిని కాత్యాయని, వ్యవసాయ విస్తరణ అధికారి హరి,వీహెచ్ఏ ఆదినారాయణ నష్ట పోయిన రైతులు పాల్గొన్నారు.

## అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు మందుల పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



ప్రజాభూమి, అనంతపురము

నగరంలోని రాజు రోడ్డులో ఉన్న ఆర్యవైశ్య హాస్టల్ నందు వృద్ధాశ్రమంలో శుక్రవారం 12 ఆశ్రమాలకు సరిపడా దాదాపు లక్ష రూపాయలు పైన విలువైనటువంటి మందులను అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 మంది వృద్ధులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, వృద్ధులను ప్రతి ఒక్కరూ బాగా చూసుకోవాలన్నారు. తప్పకుండా వృద్ధాప్యంలో వృద్ధులను పిల్లలు తమ వద్ద ఉంచుకొని వారి బాగోగులు చూసుకోవాలని తెలియజేశారు. వృద్ధులకు అవసరమైనటువంటి మందులను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ, వృద్ధులకు ఏమైనా అవసరమైతే తప్పకుండా నేను సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా నలుగురు వృద్ధులకు హియరింగ్ సమస్య ఉండగా, వారికి డాక్టర్ తో పరిశీలించి హియరింగ్ మిషన్ లను త్వరలో అందజేస్తామని ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంఘం అధ్యక్షులు నాగభూషణం, వృద్ధాశ్రమ సభ్యులు వెంకటేష్ బాబు, సత్య రామ్, శివ రామాంజనేయులు, శంకరప్ప, కృష్ణమూర్తి, మల్లికార్జున జ్యోతి, మనోజ్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2024 - షురూ

**- పాల్గొన్న ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ప్రముఖులు**



ప్రజాభూమి, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏపీ ఎఫ్ ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ 2024ను నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ వేడుకలో ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చౌబే మాట్లాడుతూ, భారతదేశం అంతటా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్ క్రీడను ఉన్నతీకరించడానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఫుట్‌బాల్ మౌలిక సదుపాయాలను మరింతగా పెంపొందించేందుకు, ప్రతిభ అభివృద్ధికి పాటుపడేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ, సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ను జిల్లాలో నిర్వహించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, ఇందుకు తమ సహకారం అందిస్తామన్నారు. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ కోటగిరి శ్రీధర్, ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డేనియల్ ప్రదీప్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో పాలుపంచుకున్న అధికారులు, స్పాన్సర్లు, వాలంటీర్లందరికీ అసోసియేషన్ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కోటగిరి శ్రీధర్, ఏపీ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డేనియల్ ప్రదీప్, కోశాధికారి విజయ్ కుమార్, పిఆర్ఓ అడ్వ.దీపక్ దయానందన్, క్రీడాకారులు, ఏపీ ఎఫ్ ఏ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జైలులో ఒత్తిళ్లకు గురి కావొద్దు...- ఆరోగ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**-అప్పీల్ కేసులకూ ఉచిత న్యాయ సహాయం**
**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్షణికావేశంలో తప్పులు చేసి జైళ్లకు వచ్చే ఖైదీలు జైలులో ప్రశాంత వాతావరణంలో ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు. ఒత్తిళ్లకు లోనై ఇబ్బందులకు గురి కావద్దన్నారు. శుక్రవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీల వివరాలను, ఏఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా తదితర అంశాలను నేరుగా ఒక ఖైదీలతోనే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలిసో, తెలియకో, క్షణికావేశంలో తప్పులు చేసి జైళ్లకు వచ్చి ఉంటారని, కనీసం జైలులో అవసరమైనంత సమయం ఉంటుందని, మార్పు దిశగా ఆలోచన సాగించాలన్నారు. జైళ్లకు రావడం వల్ల



వ్యక్తిగత, కుటుంబ మర్యాదలు, ప్రతిష్ట దెబ్బతింటుందని పేర్కొన్నారు. దీనికి తోడు ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడాల్సి ఉంటుందని తెలిపారు. కారాగారంలో ఉన్నంతకాలం మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలని చెప్పారు. జైలు అధికారులు ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతివారం తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించాలని, అవసరమైన ఖైదీలకు ప్రతిరోజు ఆరోగ్య పరీక్షలు చేయించి మందులు ఇప్పించాలన్నారు. ప్రస్తుతం జైలులో గాయాలతో ఇబ్బందులు పడుతున్న ఖైదీలు ఉన్నారని, అలాంటి వారికి వెంటనే వైద్య చికిత్సలు చేయించాలని ఉపకారాగారాధికారి హనుమన్నకు సూచించారు. కాగా ఉచిత న్యాయ సహాయం అవసరమైన ఖైదీలు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఒకవేళ శిక్ష పడిన ఖైదీలు అప్పీల్ వెళ్లాలనుకుంటే కూడా ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఖైదీలు తమ కేసుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు బంధువులు, తమ న్యాయవాదులతో తరచూ ములాఖత్ లో పాల్గొనేలా చూడాలన్నారు. అనంతరం ఆయన సబ్ జైలు గదులు, వంటగది, ఉచిత న్యాయ సహాయ కార్యాలయం తదితర వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాదులు సుదర్శన్, నవేరా, హబ్సా, శివ, లోక్ అదాలత్ సిబ్బంది హేమవతి తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు భూమి ఇవ్వాలి



ప్రజాభూమి, తాడిపత్రి

తాడిపత్రి నియోజకవర్గంలోని నిరుపేదలకు గ్రామాలలో గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మూడు సెంట్లు భూమి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, కేశవరెడ్డి డిమాండ్ చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలోని సజ్జలదిన్నె గ్రామపంచాయతీలో శుక్రవారం సీపీఐ నాయకులు పర్యటించారు. ఈసందర్భంగా సీపీఐ నాయకులు రంగయ్య, కేశవరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల వద్ద నిరుపేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సీపీఐ, వ్యవసాయ, కార్మిక సంఘం పిలుపుకు స్పందించి నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం వ్యక్తిగత అర్జీలను ఈనెల 18న గ్రామ, వార్డ్ సచివాలయాల్లో అందించాలని కోరారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఐదు నెలలు పూర్తి కావస్తున్నప్పటికి ఇళ్ల స్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలుగా వున్నారని తెలిపారు. సజ్జలదిన్నెగ్రామంలో ప్రభుత్వ భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్లాట్లువేసి అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై రెవిన్యూ అధికారులకు తెలియజేసిన ఫలితం లేదన్నారు. రెవిన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు సహకరిచడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని, ఆ భూములను స్వాధీనం చేసుకొని, ఆభూముల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. తాడిపత్రి మండలంలో ప్రభుత్వ భూములు చాలా ఉన్నాయని, అవి భూమాఫియా చేతుల్లోకి పోతున్నాయన్నాని అవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి నాగరంగయ్య.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు ఓబులేసు, కార్యదర్శి గోపాల్, నాయకులు ఎర్రప్ప, నాగార్జున, మహిళా నాయకులు భవాని, మునెమ్మ, లక్ష్మీదేవి, రాములమ్మ, పాల్గొన్నారు

## ఏకశిలా ఆంజనేయ విగ్రహ ఏర్పాటుకు రూ.2 లక్షల వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణములోని సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఏకశిలా భారీ ఆంజనేయస్వామి విగ్రహం కోసం మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్ రూ.2,07,000/- శుక్రవారం వితరణగా అందజేశారు. ఈ మొత్తాన్ని ట్రస్ట్ అధ్యక్షులు వైసీ చంద్రశేఖర్ కు అనిల్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జేవి అనిల్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో భారీ ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయముగా విగ్రహ ఏర్పాటుకు విరాళాలు అందించాలన్నారు. కాగా విగ్రహ ఏర్పాటుకు భారీ విరాళాన్ని అందించడం పట్ల ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్, వెంకటరాముడు పాల్గొన్నారు.

## మీరు మారుతారా, ఉరు వదిలి పెట్టమంటారా

**మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి**

ప్రజాభూమి, తాడిపత్రి



పట్టణంలో రోడ్లపై చెత్త వేయవద్దని ఎన్నిసార్లు చెప్పినా, ప్రజలు వినడం లేదని, మీరు మారుతారా, నన్ను ఉరు వదిలిపెట్టి వెళ్ళమంటారాంటూ మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి సంచలన వాఖ్యలు చేశారు. తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోరోడ్లపై చెత్త వేయవద్దని ఎన్నిసార్లు చెప్పినా చెత్త రోడ్లపై వేస్తున్నారని, మీకు ఎన్నిసార్లు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు నాలుగు ఆప్షన్లు ఇస్తున్నా మొదటి ఆప్షన్ తాగునీరు కొళాయి కనెక్షన్ కట్ చేస్తామన్నారు. రెండవఆప్షన్ మీ ఇంటి కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామన్నారు. మూడవ ఆప్షన్ లేదంటే మీరే చెప్పాలన్నారు. నాల్గవ ఆప్షన్ ఎవరింటి ముందర రోడ్ పైనున్న చెత్తను వారింటిలోకి వేస్తామన్నారు. మీకు ఎన్నిసార్లు చెప్పాలి, ఈసారి ఒకటి డిసైడ్ చేసుకున్నానని, మీరు మారుతారా, లేదంటే నన్ను తాడిపత్రి నుంచి తరిమేస్తారో మీరే డిసైడ్ చేయాలన్నారు. ఇకపై తాను చాలా కఠినంగా ఉంటానని తెలిపారు. తాను ఒక్కటే కోరుతున్నానని, మీరు వద్దంటే తాడిపత్రి వదిలి వెళ్లేందుకు సిద్ధమని, తనకేమీ అవసరం లేదన్నారు. తాడిపత్రి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరితే, మీరు సహకరించనందుకు బాధ కలుగుతుందన్నారు. మీకు రెండే మార్గాలని, కష్టమైతే నన్ను పంపించండి. లేదంటే మీరు మారండి. నేను చెప్పేది వింటారా, లేదంటే నన్ను తప్పించాలన్నారు. మీలో మార్పు వస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-18న జరిగే మహాధర్నా జయప్రదం చేయండి-ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు భారత విద్యార్థి సమాఖ్య అలుపెరగని పోరాటం చేస్తుందని ఆ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు రూ.3,480 కోట్ల విడుదలకు ప్రభుత్వం తాత్సర్యం చేస్తోందన్నారు. ఇప్పటికే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం జాప్యం చేస్తూ కల్లిబొల్లి మాటలు చెప్తుందని వాపోయారు. అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్‌లో కేటాయింపులలో పెండింగ్ బకాయిల గురించి మాట్లాడకపోవడం హేయమైనచర్యగా పేర్కొన్నారు. విద్యార్థులు ఫీజులు చెల్లించలేక పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతులు ఇస్తామని, యాజామాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు రూ.12,600 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. అయితే రూ.5,387.03 కోట్లే బడ్జెట్‌లో కేటాయించారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అమలుపై స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జీఓ నెం.77ను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేస్తామని చెప్పి వాటి ఊసెత్తడంలేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని, వెంటనే పున:ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టళ్లలో మెస్ చార్జీలు రోజుకి మెస్‌బిల్లు రూ.100కి పెంచి నెలకు రూ.3,000 ఇవ్వాలని డిమాండ్ చేసారు. గత 10 సంవత్సరాలుగా యూనివర్శిటీలలో అధ్యాపకులు లేక వర్శిటీలు వెలవెలబోతున్నాయన్నారు. చివరికి కోర్సులు ఎత్తివేస్తున్నారని 3,220 అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటి వరకూ వాటి ఊసేలేదన్నారు. ఈ అంశాలపైన ఇప్పటికే మండల, జిల్లా కార్యాలయాల్ వద్ద ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం ఏలాంటి స్పందన లేదని, దీంతో రాష్ట్ర వ్యాప్త విద్యార్థులందరిని కలుపుకుని ఈ నెల 18న విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, తరుణ్,హుస్సేన్, రాజు, హుసేన్, అఫ్రిద్, లిఖిత్, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**-తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి**
**-ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్మికులు**

ప్రజాభూమి ,రాప్తాడు

గ్రామ పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి అన్నారు . శుక్రవారం ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో రాప్తాడు ప్రసన్న పల్లి పంచాయతీ కార్మికులు సమస్యలపై ఎమ్మెల్యే సునీత సోదరుడు ధర్మవరపు మురళి జిల్లా పంచాయతీ అధికారితో సంప్రదింపులు జరిపి పారిశుద్ధ కార్మికులకు ప్రతినెల 8000 ,వాటర్ మెన్ 10000 ,ఎలక్ట్రీషియన్, మల్టీపర్పస్ సిబ్బందికి 14 000 రూపాయలను జీతాలు పెంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకుని విధంగా జిల్లా పంచాయతీ అధికారి నుండి ఉత్తర్వులు తీసుకొని 36 మంది పంచాయతీ కార్మికులకు ప్రొసీడింగ్ పత్రాలను ఆయన అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ కార్మికులు చాలా ఇబ్బందులు పడ్డారని



స్థానిక ప్రజా ప్రతినిధులు ఎన్నిసార్లు సమస్యలు వివరించిన పట్టించ ుకున్న పాపాన పోలేదని తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్క రించే విధంగా ఎమ్మెల్యే పరిటాల సునీత చర్యలు తీసుకుం దని తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆమె సోదరుడు ధర్మవరపు మురళికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సాకే తిరుపాల్, శశికళ , మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , తెదేపా నాయకులు ఉప్పర శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శుప్రేమ్ కుమార్ ,మల్లికార్జున , రమణారెడ్డి పంచాయతీ సిబ్బంది రవి పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677